
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 130 ISSUE NO : 130 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం,నవంబర్,12,2025 Wednesday,November,12,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

- ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు
- టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు

న్యూఢిల్లీ, నవంబర్11 : దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు.



## బాంబు దాడి నిందితులను వదలబోం

భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక
బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్11: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు.



## అమెరికా షట్‌డౌన్‌కు తెర

- అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న షట్‌డౌన్‌కు తెర

వాషింగ్టన్: అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న సుదీర్ఘ ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరపడనుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను, ఫెడరల్ ఏజెన్సీల కార్యకలాపాలను స్తంభింపజేసిన షట్‌డౌన్‌ను ముగించేందుకు ఉద్దేశించిన కీలక నిధుల బిల్లును యూఎస్ సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఆమోదం కోసం వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సంతకంతో ఇది చట్టంగా మారుతుంది. ఈ చట్టం ద్వారా 2026 జనవరి వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అనేక కీలక ఏజెన్సీలకు పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లు కూడా కేటాయించడం జరుగుతుంది.



## జూబ్లీహిల్స్‌లో పోలీసుల లాఠీచార్జ్

హైదరాబాద్,తెలంగాణ దిశ : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అపెక్స్ స్కూలు వద్ద బూత్‌లో పెద్ద సంఖ్యలో జనం గుమిగూడారు. పోలీసు లు కలుగజేసుకుని గుమిగూడొద్దని చెప్పారు. దీంతో స్థానికులకు, పోలీ సులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలింగ్ బూత్‌లు 4,5,6,7 వద్ద పోలీసులు లాఠీచార్జ్ చేశారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు చాలెంజ్‌గా తీసుకున్నప్పటికీ.. పోలింగ్ శాతంలో ఏమాత్రం మార్పు కనిపించడంలేదు. ఉదయం నుంచి మందకొడిగానే కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపడంలేదు. ఎన్నికల సంఘం అవగాహన కల్పించినా ఓటర్లు ఇళ్ల నుంచి కదలడం లేదు. బస్తీల్లో తప్ప మిగతా అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ స్లోగానే నడుస్తోంది. లంచ్ వరకు పర్వాలేదు అనిపించినా.. ఆ తర్వాత పెద్దగా పెరగలేదు. సాయంత్రం 3 గంటల వరకు 40.2 శాతం పోలింగ్ నమోదు అయింది.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్..

### గేమ్ చేంజర్ గా మారబోతున్న ఆఖరి ఓట్లు

హైదరాబాద్, నవంబర్ 11,తెలంగాణ దిశ : తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. జూబ్లీహిల్స్‌తో పాటు బిహార్ అసెంబ్లీకి సెకండ్ ఫేజ్,మరో 6రాష్ట్రాల్లోని 7 అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నిక ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలతో ముగిసిపోయింది. 6 గంటల వరకు పోలింగ్ స్టేషన్ వద్ద క్యూ లైన్లలో ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఈ పోలింగ్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపట్టనున్నారు. కాగా ఈసీ తెలిపిన వివరాల ప్రకా రం జూబ్లీహిల్స్‌లో సాయంత్రం 5 గంటల వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు అయింది. 2023 సాధారణ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 48.42 శాతం పోలింగ్ నమోదైంది. ఇంకా కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ లైన్లలో ఉండటం వల్ల గతంతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని ఈసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.






## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి





హైదరాబాద్,తెలంగాణ దిశ : అశ్రు నయ నాల మధ్య ప్రకృతి కవి, రచయిత అం దెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభు త్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీ సులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉద యం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారం భమైంది. అంతకుముందు లాలాపే టలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంత మయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మం త్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు.




## నిజామాబాద్ లో భారీగా.. అక్రమ రేషన్ కార్డులు

హైదరాబాద్, నవంబర్ 11,తెలంగాణ దిశ : జామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో అక్రమాలు వెలుగులోకి వచ్చా యి. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, లంచాల కారణంగా అన ర్హులకు సైతం తెల్ల రేషన్ కార్డులు కేటాయించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అర్హులైన పేదల కంటే లక్షకు పైగా ఎక్కువ కు టుంబాలకు కార్డులు మంజూరు కావడం దీనికి నిదర్శనం.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపో యిన కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను.. ఎన్నికల హామీలో భాగంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రారంభించింది. కొత్త కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించడంతో పాటు, పాత కార్డుల్లో అదనపు పేర్ల నమోదుకు కూడా అవకాశం కల్పించింది. అయితే కొన్ని చోట్ల అనర్హులు కూడా అక్రమంగా కార్డులు పొందారు. నిజామాబాద్ జిల్లా అర్బన్ ప్రాంతంలో కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, కొందరు ఉద్యోగుల వసూళ్ల కారణంగా దారిద్ర్య రేఖకు దిగువన (ఃఖఒ) ఉన్న అర్హులను పక్కనపెట్టి.. ఆర్థికంగా స్థితిమంతులైన అనర్హులకు సైతం కొత్త 'ఆహార భద్రత' కార్డులు కేటాయించినట్లు తెలుస్తోంది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

# సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఏఎస్ రావునగర్, నవంబర్ 11, (తెలంగాణ దిశ) :** కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా సందీప్ గౌడ్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సందీప్ గౌడ్ వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు సందీప్ గౌడ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాకాల రాజు, పెద్ది శ్రీనివాస్, మేగరాజు, స్టేట్ ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగం, అల్లూరయ్య, భద్రగామ నరసింహ, సింగం కిరణ్, శ్రీనివాస్, జమ్మిగడ్డ చిందం బాల్ నరసింహ, కోళ్ల విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు గళమెత్తిన

# జగద్గిరిగుట్ట వాసులు




**కుత్బుల్లాపూర్,నవంబర్ 11, (తెలంగాణ దిశ):** గంజాయి లేని సమాజంనిర్మిద్దామని కోరుతూ జగద్గిరిగుట్ట వాసులు గళమెత్తారు. జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో స్థానిక బస్తీల వాసులు సమావేశమై గంజాయికి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపు నిచ్చారు. జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మలనుకునే వారికి, సేవించాలనుకునే వారికి జగద్గిరిగుట్టలో ఇండ్లు కిరాయిలకు ఇవ్వద్దని, ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరించాలని తీర్మానించారు. అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని తీర్మానించారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు, బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవహారాన్ని నిర్మించి వేలాది మందితో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇది ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావాలని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, బస్తీలవాసులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో ఆటో డ్రైవర్ పై దాడి చేసిన గంజాయి బ్యాచ్..!?

### - తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిక



**కుత్బుల్లాపూర్,నవంబర్ 11,(తెలంగాణ దిశ):** ఆటో వెళ్లడానికి దారి ఇవ్వమని అడిగిన ఆటో డ్రైవర్ ను గంజాయి బ్యాచ్ చితకబాది తీవ్రంగా గాయ పరిచింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట రాజీవ్ గృహకల్ప వద్ద ఈ సంఘటన సోమవారం రాత్రి సుమారు పదిన్నరకు చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాజీవ్ గృహకల్ప 74 బ్లాకులో నివసిస్తూ ఆటో నడుపుకొని జీవించే అరుణ్ నాయక్ సోమవారం రాత్రి తన డ్యూటీ ముగించుకొని ఆటో నడుపుకుంటూ రాజీవ్ గృహకల్ప లోని తన బ్లాక్ కు వెళ్లడానికి ప్రయత్నించాడు. రాజీవ్ గృహకల్ప లో ఇటీవల ఒకవైపు నూతన సిసి రోడ్డు వేసి ఉండగా మరోవైపు మాత్రమే రాకపోకలకు అనువుగా ఉంది. దీంతో తన ఆటోను ముందుకు వెళ్లడానికి దారి ఇవ్వమంటూ అదే కాలనీ 80 బ్లాకులో నివసించే తిలక్ నాయక్, అరుణ్ నాయక్ లను అడిగాడు. దీంతో తిలక్ నాయక్ తో పాటు సుమారు మరో 15 మంది విపరీతంగా మద్యం, గంజాయి సేవించి ఉండడంతో ఆ మత్తులో అరుణ్ నాయక్ పై తిరగబడి విపరీతంగా గాయపరిచారు. మత్తులో తిలక్ నాయక్ బ్యాచ్ ఏమి చేస్తున్నారో వాళ్లకే అర్థంకాని స్థితిలో అరుణ్ నాయక్ ను తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయమై బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అయితే బాచుపల్లి పోలీసులు విషయం దర్యాప్తులో ఉందని వివరాలు తర్వాత వెల్లడిస్తామని స్పష్టం చేశారు. జరిగిన సంఘటన స్థానికంగా వాట్సాప్ గ్రూపులో విస్తృతంగా వైరల్ కావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న పరిణామాలపై బాచుపల్లి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..!

# సెల్ ఫోన్ టవర్ ను తరలించాలి



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ సాయి నగర్ లో ఉన్న సెల్ ఫోన్ టవర్ ను స్థానికుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అక్కడి నుండి తరలించాలని మున్సిపల్ అధికారులకు, హైడ్రాధికారులకు స్థానికులు వినతి పత్రాలు అందించారు. సెల్ఫోన్ టవర్ కారణంగా రేడియేషన్ విపరీతంగా పెరిగిపోయి పిల్లలకు మెదడు సంబంధ వ్యాధులు, క్యాన్సర్, గర్భస్రావం, తదితర రోగాలు తలెత్త ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

- (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)

## నిజాంపేట్ లో గంజాయి

# డ్రగ్స్ లను అరికట్టాలి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 11, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్, బెల్ట్ షాపులు విస్తరిస్తూ పోతున్నాయని వీటిని అరికట్టాలని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో సాయంత్రం నుండి రాత్రి సమయంలో అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపుల వద్ద నుండి మద్యం, గంజాయి, డ్రగ్స్ లాంటి పదార్థాలు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వీటిని తక్షణమే అరికట్టకపోతే అసాంఘిక కార్యక్రమాలకు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం అడ్డాగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు గత కొన్ని రోజులుగా జరుగుతున్న కార్యకలాపాలే నిదర్శనమని అన్నారు. జగద్గిరిగుట్టలో జరిగిన హత్య కూడా గంజాయి ,డ్రగ్స్ సేవించిన వారి ఆగడాలేనని ఆయన గుర్తు చేశారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో వీలైనంతవరకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి ఇలాంటి దందాలను అరికడితేనే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన వివరించారు. బిక్షపతి యాదవ్ తో సచిన్, సురేష్, అమరేందర్, శ్రీనాథ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## టి- సాట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

# రాష్ట్ర స్థాయి వార్షిక పోటీలు-2025




**శేరిలింగంపల్లి, నవంబర్ 11(తెలంగాణ దిశ):** తెలం గాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యా ర్థుల ప్రతిభను గుర్తించేందుకు 'విద్యార్థుల వార్షిక పోటీలు–2025' పేరుతో పోటీలు నిర్వహిస్తున్నామని టి–సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 6 వతరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మండల స్థాయి నుండి జోనల్ స్థాయి వరకు నిర్వహించారు. నవంబర్ నాల్గవ తేది నుండి మొదలై 13వ తేదీన రాష్ట్ర స్థాయిలో టి–సాట్ వేదికగా జరిగే వేడుకలతో ఈ పోటీలు ముగియనున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 600లకు పైగా మండలాలు, 33 జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో సుమారు 22,000 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 10,000 విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందచేశామన్నారు.

టి–సాట్ వేదికగా నవంబర్ 12,13 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీల్లో క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ విభాగాలకు సంబంధించి దాదాపు వంద మంది విద్యార్థులు పాల్గొంటారని, వారికి మెరిట్ సర్టిఫికేట్లతో పాటు మెమొంటోలు అందజే యనున్నట్లు తెలిపారు. ముగింపు ఉత్సవానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తారని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# పాత జిల్లాలోనే కలిపేయండి

**కర్నూలు,తెలంగాణ దిశ :** ఏపీలో జిల్లాల పునర్విభజన వేళ డోన్ నియోజకవర్గ ప్రజలు తమను నంద్యాల నుంచి కర్నూలు జిల్లాలో కలపాలని కోరుతున్నారు. వైద్య, ఉపాధి అవసరాలకు కర్నూలు దగ్గరగా ఉండటమే దీనికి కారణం. గతంలోనూ కర్నూలు జిల్లాలోనే ఉన్న డోన్ వాసులు, ఈ మార్పు తమకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కూడా ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్విభజన, మండలాల పునర్విభజనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో డిమాండ్ తెరపైకి వచ్చింది. తమను నంద్యాల జిల్లా నుంచి తీసుకెళ్లి కర్నూలు జిల్లాలో కలిపేయాలని డోన్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. డోన్ నియోజకవర్గం నంద్యాల జిల్లాలో కలపడాన్ని అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గతంలో డోన్ నియోజకవర్గం కర్నూలు జిల్లాలోనే ఉండేది. దీంతో డోన్ వాసులు చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా కర్నూలులోని పెద్దాసుపత్రికి వెళ్లేవారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, కూలీలు కూడా ఉపాధి, ఉద్యోగాల కోసం కర్నూలుకు వెళ్లేవారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నంద్యాల జిల్లాలోకి విలీనం అయింది. ఈ మార్పును వ్యతిరేకిస్తూ అప్పట్లోనే ప్రజలు అనేక విజ్ఞప్తులు చేశారు. డోన్ నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంతాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు. 2 లక్షలకు పైగా ఓటర్లున్న ఈ నియోజకవర్గంలో, డోన్ పట్టణ, మండలాల నుంచి 90 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. డోన్‌ను కర్నూలు జిల్లాలో కొనసాగించాలని కోరుతున్నారు. డోన్ నుంచి కర్నూలుకు హైవే మార్గంలో కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.. 50 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. అయితే నంద్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 90 కిలోమీటర్లు ప్రయాణించి గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. డోన్ ప్రాంత ప్రజలు వైద్య అవసరాల కోసం, ఉపాధి అవకాశాల కోసం కర్నూలు దగ్గరగా ఉండటంతో అక్కడికే వెళ్లడం సౌకర్యంగా ఉందంటున్నారు. నంద్యాలకు కేవలం జిల్లా అధికారులతో పనులుంటేనే వెళ్తున్నారట. ప్యాపిలి మండల ప్రజలు కూడా తమ ప్రాంతాన్ని కర్నూలు జిల్లాలోనే ఉంచితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

# మూసీ ప్రక్షాళనకు అడగడుగునా అడ్డంకులు!



**నల్గొండ,తెలంగాణ దిశ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైనమూసీ ప్రాజెక్ట్ఆధునీకరణకు నోచుకోక అంధకారంలో కొట్టుమిట్టాడుతుంది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మూసీ ప్రాజెక్టు పరిస్థితి ఉంది. సోలిపేట గ్రామం వద్ద మూసీనదిపై 1954 సంవత్సరంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 1963 సంవత్సరంలో పూర్తి చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన ఐదేళ్ల వరకు ఎడమ కాలువ 41 కిలోమీ టర్లు, కుడికాలువ 38 కిలోమీటర్ల పొడవున మొత్తం 42 గ్రామాల రైతులకు సాగునీరందించింది. ప్రస్తుతం ప్రాజెక్టులో పూడిక పెరిగిపోవడంతో 30 వేల ఎకరాలకు ఆయకట్టుకు పడిపోయింది. పాలకులు మారుతున్న మూసీ ప్రాజెక్టు పై నిర్లక్ష్యం మాత్రంవీడటం లేదు. ప్రాజెక్టు మీద నిర్మించిన రక్షణ గోడలకు రక్షణ లేకుండా పోయింది.. వెదురు కర్రలేదిక్కయ్యాయి. పర్యాటకులతో, అతిథులతో కిటకిటాడాల్సిన అతిథిగృహం శిథిలావస్థలో ఉంది. క్రస్టర్ గేట్ల నుండి ,ప్రాజెక్టు రక్షణ గోడల నుండి నుండి నీరు లీకేజ్ అవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రాజెక్టుపై ఆరుగురు పర్మనెంట్ ఉద్యోగులు, నలుగురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం కేటాయించే నిధులు సరిపోక మరమ్మతులు పూర్తి స్థాయిలో జరగటం లేదు. 4.46 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న ప్రాజెక్ట్ రోజురోజుకు పూడిక పెరగడంతో సామర్థ్య స్థాయి తగ్గిపోతుంది.

# సంపాదకీయం

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం !

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మొంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉదృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆప న్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

# ఉమ్మడి నిజామాబాద్ రైతులపై దెబ్బ

## వరుస వర్షాలతో తల్లడిల్లిన అన్నదాత
## తడిసిన ధాన్యం..కొట్టుకుపోయిన ధాన్యం
## వెంటే ఆదుకోవాలంటున్న అన్నదాతలు



**నిజామాబాద్,తెలంగాణ దిశ:** ఉమ్మడి నిజామాబాద్ ప్రజలు, రైతులు మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారు. వరుసగా ఇది రెండోసారి భారీ వర్షాలు కురవడంతో అన్నదాతలు కుదేలయ్యారు. ఉమ్మడి జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పోవడం ఒక ఎత్తయితే, కోయకుండా పొలాల్లో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న మొత్తం నీటిపాల య్యింది. దీంతో వీరు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాలు, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోగా పలుచోట్ల తడిసి ముద్దయ్యింది. కొన్నిచోట్ల ఆరబెట్టి కొనుగోలుకు సిద్ధం చేసిన ధాన్యం భారీ వర్షాలకు పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయి. వరదలో వడ్లు కొట్టుకుపోయాయి. కొందరు రైతులు చేసేదేమీలేక ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందేమో అన్న ఆరాటంతో కంట తడిపెడుతున్నారు.డిచ్‌పల్లి, బోధన్, ధర్పల్లి, లింగంపేట, నాగిరెడ్డిపేట తదితర మండలాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వడ్ల కుప్పల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట విక్రయించడానికి కేంద్రానికి తీసుకువచ్చి ఆరబెడితే వర్షం కారణంగా పూర్తిగా తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోతకు వచ్చిన ధాన్యం రాలిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంలో తడవకుండా ఉండడానికి నానా తంటాలు పడ్డారు. తడిసిన ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేక పోవడంతోనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు రైతులు తెలిపారు. ధాన్యం తడవకుండా అధికారులు వెంటనే టార్పాలిన్లు అందించి వుంటే నష్టం ఇంతగా ఉండేది కాదన్నారు. ధాన్యం రంగు మారడంతో పాటు మొలకలు వచ్చే అవకాశం ఉన్నదని, అధికారులు స్పందించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఆరబెట్టుకున్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టుకుందామంటే మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించింది. చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తున్నా సొసైటీ సిబ్బంది టార్పాలిన్లు ఇవ్వడంలేదని ఆగ్రహించిన అన్నదాతలు ఆందోళన చేపట్టారు. కోటగిరి మండల కేంద్రంలో సహకార సంఘం గోదాం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కోటగిరి–పొతంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సొసైటీ సిబ్బంది తీరుపై నిరసన వ్యక్తంచేశారు. సహకార సంఘం సిబ్బంది చిన్న రైతులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికే ధాన్యం విక్రయించుకున్న పెద్ద రైతులకు అవసరం లేకున్నా టార్పాలిన్లు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. చిన్న రైతులకు చెందిన ధాన్యం వర్షాలకు తడిసి, మొలకలు వస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో ఎడాపెడా కురుస్తోన్న వానలతో రైతు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వానాకాలం సీజన్ ముగిసినప్పటికీ వానలు వీడక పోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. చేతికి వచ్చిన పంటను కోయలేక అనుకూల వాతావరణం కోసం ఎదురు చూస్తున్నారు. వరి కోసిన రైతులంతా తేమ శాతం తగ్గించుకునేందుకు రోడ్లపై పాట్లు పడుతున్నారు. పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే సిబ్బంది నిర్వాకంతో ధాన్యం వర్షానికి తడిసి పోతోంది. టార్ఫలిన్ కవర్లు సరిపడా అందుబాటులో పెట్టకపోవడంతో సమస్య ఎదురవుతోందని వాపోతున్నారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు కల్లాలు లేకపోవడంతో చాలా మంది రోడ్లపై కుప్పలు పోస్తున్నారు. ఆకస్మికంగా కురిసే వానలతో ధాన్యం తడిసి పనికి రాకుండా పోతోంది. తేమ శాతం పేరుతో కేంద్రాల్లో కొనుగోళ్లకు ససేమిరా అంటుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కొనుగోళ్లు జరిగినప్పటికీ ట్యాబ్ ఎంట్రీ సరిగా లేకపోవడంతో నిజామాబాద్ జిల్లాలో రూ.170కోట్లు చెల్లింపులు జరగాల్సి ఉన్నది. కామారెడ్డి జిల్లాలో రూ.30కోట్లు మేర పెండింగ్ ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.275కోటు విలువ చేసే 1.15లక్షల మెట్రిక్ టన్నులు మేర ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6552 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 1.08లక్షలు సన్న రకం ధాన్యం ఉంది. 704 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఇప్పటి వరకు 657కేంద్రాలు ప్రారంభమయ్యాయి. 354 సెంటర్లకు ధాన్యం రాక మొదలవ్వగా కొనుగోలు షురూ అయ్యా యి. 3218 మంది రైతులకు రూ.100కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. మిగిలిన ధాన్యానికి చెల్లింపులు జరగాలంటే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి. పీఏసీఎస్, ఐకేపీ సెంటర్లలో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా నమోదు పక్రియ సత్వరం జరగడం లేదు. ఫలితంగా రైతుకు కనీస మద్ధతు ధరజమ కావడానికి జాప్యం జరుగుతోంది. కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 2,500మంది రైతుల నుంచి 20వేల మెట్రిక్ టన్నులు వరకు ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6వేల మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, మిగిలినది సన్న రకం ధాన్యం ఉంది.124 చోట్ల కొనుగోళ్ల సందడి నెలకొన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. కామారెడ్డిలో రూ.40కోట్లు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయగా రూ.12కోట్లు మేర కనీస మద్ధతు ధరకు చెల్లింపులు పూర్తి చేశారు.

# జగన్ నేతలకు అల్టిమేటం జారీ చేశారా

**విజయవాడ,తెలంగాణ దిశ :** వైసీపీ అధినేత జగన్ పార్టీనేతలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. ఎవరికి వారే నిర్ణయాలు ప్రకటించడం ఇప్పుడు పార్టీలోనే కాదు రాజకీయంగా కూడా చర్చనీయాంశమైంది. ప్రాంతీయ పార్టీ అంటే అధినేత ఆలోచనలను పసిగట్టి నేతలు మసులుకోవాల్సి ఉంటుంది. అయితే కొందరు నేతలు కట్టు తప్పుతున్నారని పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. జగన్ ఆలోచనల ప్రకారం నేతలు నడుచుకోవడం లేదనడానికి ఇటీవల జరిగిన అనేక ఘటనలు ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్ కు దూరంగా ఉండటంతో పాటు నేతలతో తరచూ సమావేశాలు కాకపోవడం వల్లనే ఈ రకమైన ఇబ్బందులు పార్టీలో తలెత్తుతున్నాయన్నది వాస్తవం. అందుకే ఆయన కనిపించరట 2019 ఎన్నికలకు ముందు... 2019 ఎన్నికలకు ముందు.. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట వేదవాక్కుగా నడిచేది. ఏ నిర్ణయమైనా అంతసులువుగా బయటకు చెప్పే వారు కాదు. కేవలం సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే జగన్ తో మాట్లాడి వచ్చిన తర్వాత పార్టీ, ప్రభుత్వ ఆలోచనను ప్రజల ముందుంచేవారు. ఇక 2019 ఎన్నికల్లో పూర్తిగా జగన్ ఫొటోతోనే గెలిచామన్న భావనలో ఉన్న నేతలు పార్టీ నిర్ణయాలను తప్పుపట్టే సాహసం చేసేవారు కాదు. అందులో నిజం ఉందని చాలా మంది బహిరంగంగా అంగీకరించేందుకు కూడా మొహమాట పడేవారు కాదు. కాని ఎప్పుడైతే జగన్ అధికారానికి దూరమయ్యారో అప్పటి నుంచి అధినేతను కూడా లెక్క చేయని పరిస్థితి నేతల్లో కనిపించడం పార్టీ నాయకత్వంలో ఆందోళన కలిగిస్తుంది. అమరావతి రాజధాని విషయంలోనూ అదే జరిగింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులను జగన్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు. గత ఎన్నికల్లో అదే నినాదంతో వెళ్లారు. కానీ ప్రజలు ఆదరించలేదు. అయితే ఓటమి తర్వాత అమరావతిని రాజధానిగానే ఉంచుతామని ఇప్పుడు చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ కూడా అమరావతి విషయంలో తమ పార్టీ నిర్ణయం తప్పేనని అంగీకరించడం చర్చ జరుగుతోంది. ఇక విశాఖకు గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ తొందరపడి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం గూగుల్ సెంటర్ ఏపీకి రావడం మంచిదేదని చెప్పారు. అలాగే ఇప్పుడు విపత్తుల సమయంలోనూ ఎలాంటి ప్రకటనలు ఎవరూ చేయవద్దని, జగన్ మాత్రమే ప్రకటిస్తారని పార్టీ నాయకత్వం నేతలకు అల్టిమేటం ఇచ్చినట్లు తెలిసింది. మరి నేతలు నాయకత్వం మాటలు విని మౌనంగా ఉంటారా? లేదా? అన్నది చూడాలి.

# అంటువ్యాధులు రాకుండా చర్యలు...!

## ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో మందులు

**నల్గొండ,తెలంగాణ దిశ :** ఇటీవలి వర్షాల వల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా ఎపిడమిక్ సెల్, రెస్క్యూ టీంలను ఏర్పాటు చేశామని నల్గొండ జిల్లావైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వెల్లడించారు. డివిజన్ల వారీగా జిల్లా కార్యాలయంలో టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులకు సెలవులు రద్దు చేశామని, అత్యవసర సేవలు అందించేందుకు పాము, తేలుకాటుకు సంబంధించిన ఔషధాలు సిద్ధంగా ఉంచామన్నారు. డెంగీ, జ్వరాలు రాకుండా కాచిచల్లార్చిన నీటిని తాగాలి. వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తలు పాటించాలన్నారు. మూడు జిల్లాసుపత్రుల్లో రోగులు చికిత్స కోసం వచ్చినా తగిన ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువగా జ్వరాలు, దగ్గు, జలుబు వంటి అంటువ్యాధులతో పాటు పదుల సంఖ్యలో రైతులు పాము, తేలుకాటుకు గురైనవారు ఉన్నట్లు పేర్కొన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా అత్యవసర మందులు అందుబాటులో ఉంచారు. పల్లె, బస్తీ దవాఖానాల్లోని వైద్యులకు నవంబరు 3 వరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప సెలవులు రద్దు చేశారు. ఇకపోతే మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని రహదారులు ఛిద్రమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా .. శిథిలమైన పాత భవనాలు, ఇళ్లు నేలమట్టమయ్యాయి. ప్రధానంగా సూర్యాపేట– వరంగల్ ప్రధాన రహదారిపై నెమ్మికల్ వద్ద రహదారి కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచాయి. దీంతో అధికారులు చివ్వెంల–ఏపూరు మీదుగా ఖమ్మం రోడ్– వరంగల్‌కు భారీ, చిన్నతరహా వాహనాలను మళ్లించారు. చింతలపాలెం–దొండపాడు వద్ద 100 మీటర్ల వరకు రహదారిపై కోత పడటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి జిల్లాలోని రుద్రవెల్లి– జూలూరు,

బొల్లేపల్లి–సంగెం గ్రామాల మధ్య వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేశారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని 12 గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. మూడు జిల్లాల్లో 30 ఇళ్లు పూర్తిగా,

53 ఇళ్లు పాక్షికంగా నేలకూలాయని కలెక్టరేట్‌లోని విపత్తు, స్పందనల శాఖలోని కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ అధికారులు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 ప్రాంతాల్లో 13.46 కి.మీ మేర రహదారులు దెబ్బతిన్నాయి. 25 చోట్ల రహదారులపై అంతరాయం ఏర్పడింది. మొత్తం రూ.70.46 లక్షల నిధులతో మరమ్మతులు చేసేందుకు రహదారులు, భవనాల శాఖ అధికారులు తాత్కాలిక అంచనాలు ప్రతిపాదించి.. శాశ్వత మరమ్మతులకు సుమారు రూ.20.8 కోట్లు అవసరమవుతాయని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు.



# రైతులెవరు అధైర్య పడొద్దు..

## ప్రభుత్వపరంగా అండగా ఉంటాం

### దెబ్బతిన్న పంటల పరిశీలన

**పెగడపల్లి,తెలంగాణ దిశ :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన అకాల వర్షంతో నేలకొరిగిన వరి పంటలను తహసిల్దార్ ఆనంద్ కుమార్, ఏఓ శ్రీకాంత్ లతోకలిసి పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాము లు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ... గత రెండు రోజుల క్రితం భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను సంబంధిత అధికారులు అన్ని క్లస్టర్లలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారని వివరించారు.అనంతరం రాజారాం పల్లి గ్రామంలో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యం కుప్పలను పరిశీలించారు. తడిసిన, రంగు మారిన వరి ధాన్యమును తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వపరంగా రైతులకు అండగా ఉంటామని రైతులకు బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల నాయకులు సంధి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, మంద శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టం పై సమగ్ర నివేదిక అందించాలి

**రాజన్న సిరిసిల్ల,తెలంగాణ దిశ :** తుఫాన్ నష్టం పై సమగ్ర నివేదిక అందించాలని ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్‌తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్‌బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారం లోగా అందజేయాలని ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అన్న బాటలోనే షర్మిల..




**విజయవాడ,తెలంగాణ దిశ :**ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నా యి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికల కు ముందు తాను "అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని" పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగ ళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది. రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళుతోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రొజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్ని స్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి జూ జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

# లోకేష్ పేరును వదలని సైబర్ చీటర్స్

విజయవాడ,తెలంగాణ దిశ : సైబర్ నేరాల తీరు మారుతోంది. ఇప్పటివరకు సామాన్యులే టార్గెట్ అయ్యేవారు. ఇప్పుడు సెలబ్రిటీలను సైతం వదలడం లేదు. వీఐపీల పేర్లు, ఫోటోలు వాడుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మొన్న మధ్యన రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరిని టార్గెట్ చేసి కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్ పేరుతో 57 లక్షల రూపాయలు కొల్లగొట్టేశారు. దీంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇది సంచలన అంశంగా మారింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీకి చెందిన ఓ వ్యాపారికి.. మంత్రి నారా లోకేష్ ప్రొఫైల్ పిక్చర్ గా ఉన్న ఓ వాట్సప్ నుంచి సమాచారం వచ్చింది. కీలకమైన ప్రాజెక్టులకు డబ్బు అవసరం ఉందని చెప్పి.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఫోన్ కాల్ చేసి అచ్చంగా మంత్రిగా మాట్లాడారు. అయితే అది నిజమేనని భావించిన సదరు వ్యాపారి పలు విడతల్లో 57 లక్షల రూపాయల వరకు అలా బెదిరించిన వ్యక్తులకు పంపించాడు. చివరకు ఇది మోసంగా భావించి ఏపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితుడు రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో హైదరాబాదులో సాయి శ్రీనాథ్, సుమంత్ అనే ఇద్దరు వ్యక్తులను హైదరాబాదులో అరెస్టు చేశారు. ఈ ఘటన వెనుక పెద్ద ముఠా హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.కొద్ది రోజుల కిందట ఖమ్మం జిల్లా టిడిపి నేతలను ఇలానే సైబర్ నేరగాళు దోచుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేరుతో వాట్సాప్ కాల్ చేశారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి నిధులు కావాలని.. అందుకు విరాళాలు అందించాలని కోరడంతో కొందరు నేతలు నగదు పంపించారు. అదే సమయంలో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఫారాలు కావాలంటే కొంత మొత్తం చెల్లించాలని కోరడంతో.. రెండోసారి కూడా సదరు నేతలు నగదు జమ చేశారు.

# బయట పడుతున్న నకిలీ నెయ్యి లెక్కలు



**తిరుమల,తెలంగాణ దిశ:**మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్న అప్పన్న అరెస్ట్ తో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. కల్తీ నెయ్యి కేసులో అప్పన్నను 24వ నిందితుడిగా చేర్చింది. టీటీడీ కొనుగోళ్ల విభాగం జనరల్ మేనేజర్ ను 2022 లో అప్పన్న సంప్రదించాడు. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే అన్ని కంపెనీల వివరాలను తీసుకున్నాడు. టీటీడీ నుంచి సేకరించిన వివరాల ఆధారంగా భోలే బాబా డైరీ యాజమాన్యానికి అప్పన్న ఫోన్ చేశారు. బోలే బాబా కంపెనీ ప్రతినిధి పీపీ శ్రీనివాస్‌కు కాల్ చేశాడు. టీటీడీకి సరఫరా చేసే ప్రతి కిలో నెయ్యిపై రూ.25 కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇందుకు భోలే బాబా డైరీ యాజమాన్యం కమిషన్ ఇవ్వడానికి నిరాకరించింది. బోలేబాబా డైరీని అనర్హులుగా ప్రకటించేలా చేయడానికి అప్పన్న కుట్ర చేశాడు. బోలేబాబా డైరీ తనిఖీలు చేయాలంటూ టిటిడి ప్రొక్యూర్ మెంట్ జీఎమ్ పై ఒత్తిడి తెచ్చాడు. భోలే బాబా డైరీని అనర్హులుగా ప్రకటించే ప్రయత్నంలో డైరీకి వ్యతిరేకంగా అజ్ఞాత వ్యక్తులతో పిటిషన్లు వేయించాడు. అప్పన్న ఒత్తిడి తేవడం.. కుట్రలతో బోలేబాబా డైరీ నుంచి నెయ్యి సేకరణను టీటీడీ నిలిపివేసింది. భోలే బాబా డైరీ టెండర్ల నుంచి తొలగిపోవడంతో ఆ స్థానంలో ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రవేశించింది. బోలేబాబా డైరీ కంటే కిలో కు రూ.138 ఎక్కువ కోట్ చేసింది ప్రీమియర్ అగ్రిఫుడ్స్. పోటీ లేకపోవడంతో టీటీడీ నుంచి నెయ్యి సరఫరా కాంట్రాక్టును అగ్రిఫుడ్స్ దక్కించుకుంది. చిన్న అప్పన్నకు రూ.50 లక్షల వరకు ముడుపులు ముట్టినట్లు విచారణలో సిట్ అధికారులు గుర్తించారు. ప్రీమియర్ ఆల్ఫా కంపెనీ సంబంధం ఉన్న హవాలా ఏజెంట్ ద్వారా అప్పన్నకు చేరినట్లు విచారణలో బయటపడింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రమోటర్లతో అప్పన్న నిరంతరం సంప్రదించినట్లు అధికారులు గుర్తించారు. అప్పన్న బ్యాంకు లావాదేవీలను పరిశీలించి అక్రమాల నిగ్గు తేల్చింది సిట్. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసులో కుట్రను ఛేదించేందుకు అప్పన్నను సిట్ కస్టడీకి కోరనుంది. మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అక్రమాలను సిట్ గుర్తించింది. భోలే బాబా, ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, వైష్ణవి డైరీ నెయ్యి నమూనాలను పరీక్షించాలని 2022 లో అదేశాలు జారీ చేసింది. ఛైర్మన్ ఆదేశాలతో నెయ్యి నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐ-మైసూరుకు టీటీడీ పంపింది. మైసూర్ సీఎఫ్ టిఆర్ఐ ల్యాబ్ నివేదికల్లో నెయ్యిలో వనస్పతి కల్తీలు ఉన్నట్లు నిర్ధారించారు. ల్యాబ్ నివేదికల్లో నెయ్యి కల్తీని ధృవీకరించినా అధికారులు చర్యలు తీసుకోలేదు. కల్తీ నెయ్యి గుర్తించినప్పటికీ కూడా 2022-2024 మధ్య కొనసాగిన నెయ్యి సరఫరా కొనసాగింది. రెండేళ్ల పాటు రూ.250 కోట్ల విలువైన 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా అయినట్టు సిట్ అధికారులు తెలిపారు. గుత్తేదారు కల్తీ నెయ్యి సరఫరా ద్వారా కిలోకు కిలో సుమారు రూ.250 చొప్పున లాభాలు ఆర్జించినట్లు సిట్ గుర్తించింది. అప్పన్న విచారణతో వెలుగుచూసిన అంశాలతో మరికొందరిని నిందితులుగా చేర్చింది సిట్. మాజీ టీటీడీ ఛైర్మన్ పిఎ చిన్న అప్పన్నతో సహా తొమ్మిది మందిని కొత్త నిందితులుగా చేర్చింది. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసులో మున్ముందు ఇంకెన్ని సంచలన విషయాలు బయటపడుతాయో వేచి చూడాలి

# కర్నూలు బస్సు ప్రమాదంలో మూడో వాహనం ప్రమేయం



**కర్నూలు,తెలంగాణ దిశ :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన స్లీపర్ బస్సు ప్రమాదంలో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. మొదట బస్సు వేగంగా వచ్చి బైక్ ని ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని అనుకున్నారు. ఆ తర్వాత కింద పడిపోయిన బైక్ ని బస్సు ఢీకొని ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని నిర్ధారించుకున్నా రు. ఇప్పుడు ఆ గ్యాప్ లో ఏం జరిగిందనే విషయాలు హైలైట్ అవు తున్నాయి. బైక్ కింద పడిన తర్వాత స్లీపర్ బస్సు ఆ బైక్ ని ఢీకొనే ముందు 14 వాహనాలు అదే రూట్ లో బైక్ ని దాటుకుని వెళ్లాయని పోలీసులు గుర్తించారు. ఈ 14 వాహనాల్లో ఓ బస్సు కూడా ఉంది. ఆ బస్సు బైక్ ని ఢీకొంది కానీ ప్రమాదం ఏమీ జరగలేదు. ఆ బస్సు ఢీకొనడం వల్ల బైక్ కాస్త పక్కకు జరిగింది. అది కూడా డివైడర్ నుంచి జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. ఆ తర్వాత స్లీపర్ బస్సు ఢీకొని దాన్ని ఈడ్చుకుని వెళ్లడం వల్ల ఘోరం జరిగిపోయింది. 19మంది సజీవ దహనం అయ్యారు. అదే జరగకపోయి ఉంటే..? కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తర్వాత అలా జరగకపోయి ఉంటే అనే కోణంలో చాలా ప్రశ్నలు, సమాధానాలు వినపడుతున్నాయి. అసలు ఆ బైక్ యాక్సిడెంట్ జరిగి డ్రైవర్ చనిపోకపోయి ఉంటే ఆ రోజు రాత్రి ఆ బైక్ అక్కడ పడి ఉండేది కాదు, అదే లేకపోతే స్లీపర్ బస్సు యధావిధిగా సాఫీగా వెళ్లిపోయేది. సో ప్రమాదం జరిగే ఛాన్సే లేదు. పోనీ బైక్ డివైడర్ ని ఢీకొని పడిపోయింది, డ్రైవర్ శివశంకర్ చనిపోయాడు. అతని స్నేహితుడు శశివశంకర్ శవాన్ని పక్కకు లాగేశాడు కానీ బైక్ ని పక్కకు తీయలేకపోయాడు. ఈలోగా వరుసగా వాహనాలు రావడంతో అతను భయపడి పారిపోయాడని తెలుస్తోంది. ఒకవేళ అతడు బైక్ ని కూడా పక్కకు లాగగలిగి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. అది కూడా తీసేద్దాం. స్లీపర్ బస్సు, బైక్ ని ఢీకొని లాక్కెళ్లే లోపల 14 వాహనాలు అటుగా వెళ్లాయి. అందులో ఏ ఒక్క వాహనం ఆగి చూసినా ఆ బైక్ ని ఎవరో ఒకరు పక్కకు తీసేవారు. అప్పుడు కూడా ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. ఇక చివరిగా ఆ బైక్ ని ఢీకొన్న మరో బస్సు ఈ ప్రమాదానికి అసలు కారణంగా తెలుస్తోంది. ఆ బస్సు ఢీకొనడం వల్లే బైక్ డివైడర్ పక్కను ంచి కాస్త జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. దీంతో స్లీపర్ బస్సు దాన్ని ఢీకొని ఘోర ప్రమాదానికి కారణం అయింది. 19మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఆ మూడో వాహనం.. స్లీపర్ బస్సు ఢీకొనడానికి ముందు ఆ బైక్ ని ఢీకొన్న వాహనం ఇప్పుడు హైలైట్ అవుతోంది. అదిఒక ఓమ్ని బస్సు. ఆ బస్సు నడిపిన డ్రైవర్ గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. బైక్ రోడ్డుకి అడ్డుగా పడి ఉంది, దాన్ని తన బస్సు తాకింది అని తెలిసిన వెంటనే కనీసం ఆ డ్రైవర్ పక్కన బస్సు ఆపి దాని వద్దకు వెళ్లి ఉండాలి, లేదా వెనక వచ్చే వాహనాలను అప్రమత్తం చేసి ఉండాలి. అవేవీ జరగకపోవడం వల్ల ఈ ఘోరం జరిగిపోయింది. అంటే ఇక్కడ 19మంది ప్రయాణి కులు చనిపోవడానికి కారణాలు అనేకం. ఇక్కడ నిర్లక్ష్యం ఒక్కరిదే అని చెప్పడానికి లేదు. అందరి నిర్లక్ష్యం కలగలిసి ఆ ప్రమాదానికి కారణం అయింది. చిట్టచివరిగా స్లీపర్ బస్సు డ్రైవర్ మంటలు చూసి పారిపోయాడే కానీ, ప్రయాణికుల్ని హెచ్చరించలేదు. అదే జరిగి ఉంటే కనీసం మరణాల సంఖ్య బాగా తగ్గి ఉండేది. అదృష్టం బాగుంటే అందరూ ప్రాణాలతో బయటపడేవారు. కానీ బస్సు డ్రైవర్ ఆ పని చేయలేదు. మంటలు చెలరేగగానే బస్సుని ఆపేసి భయంతో పరుగులు తీశాడు. కనీసం ఏ ఒక్కర్నీ అలర్ట్ చేయలేదని తెలుస్తోంది. ఇలా అందరి నిర్లక్ష్యం ఆ బస్సుని మంటల్లోకి నెట్టేసింది.

# కళ్యాణదుర్గంలో వైసీపీకి షాక్



**అనంతపురం,తెలంగాణ దిశ :** ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత చాలామంది నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఇటీవల పార్టీకి రాజీనామాలు తగ్గాయి కానీ.. చాలా మండలాలతో పాటు మున్సిపాలిటీల్లో ఆ పార్టీ పట్టు కోల్పోయింది. అవిశ్వాస తీర్మానాల్లో వీగిపోయింది. రజక అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. మున్సిపల్ చైర్మన్ గా ఉన్న తలారి రాజ్ కుమార్ ను ప్రభుత్వం తప్పించింది. మున్సిపల్ చైర్మన్గా ఉన్న రాజ్కుమార్ గత 15 నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సెప్టెంబర్ 22న ఏపీ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దానిపై సరైన వివరణ ఇవ్వకపోవడంతో ఆ పదవి నుంచి రాజ్ కుమార్ ను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కళ్యాణ దుర్గం మున్సిపల్ చైర్మన్ గా రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తరువాత పరిస్థితి మారింది. 2024 నవంబర్ నుంచి 2025 ఏప్రిల్ వరకు కనీసం కౌన్సిలింగ్ మీటింగు జాడలేదు. దీంతో ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై పలుమార్లు మున్సిపల్ చైర్మన్ కు రాజకీయ హెచ్చరికలు కూడా వెళ్లాయి. ఆయన పెద్దగా పట్టించుకోలేదు. మరో నాలుగు నెలల్లో పదవీకాలం ముగియనుండడంతో తేలిగ్గా తీసుకున్నారు. కానీ ప్రభుత్వం దీనిపై గట్టిచర్యలకు దిగింది.తోపుడు బండి వ్యాపా రిగా.. కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ గా ఉన్న తలారి రాజ్ కుమార్ ఒక సామాన్య వైసీపీ కార్యకర్త. తోపుడు బండి పై పండ్ల విక్రయించే సామాన్య వ్యాపారి. 2021 కి ముందు అలానే చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. కానీవైసీపీ పై అభిమానంతో ఆ పార్టీ కార్యకర్తగా పనిచేసేవారు. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభించింది. కళ్యాణదుర్గం పదో వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆయనకు అనూహ్యంగా చైర్మన్ పదవి వరించింది. రాజకీయాల నేపథ్యంలో అనేక రకాల మార్పులు వచ్చాయి. ఈ తరుణంలోనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదని ఆయనపై ప్రభుత్వం వేటు వేసింది.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

**జయశంకర్ భూపాలపలి,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మోథా తుఫాను వల్ల భారీ వర్షాలు పడి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో వేసిన అన్ని పంటలు చేతికి రాకుండా పోయాయని అన్నారు. మో%శీ%థా తీవ్ర తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో అన్ని పంటలు నష్టపోయినందున తక్షణమే కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తెలంగాణ రైతులను ఆదుకోవాలని అన్నారు.రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ 40 సెంటీమీటర్ల పైగా వర్షపాతం నమోదు అయింది ఈ కారణంగా వరి, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్,మిరప తదితర అన్ని పంటలు మునిగిపోవడం, కొట్టుకపోవడం, పంటలు నేలమట్టం కావడం వల్ల అన్ని పంటలు చేతికి రాకుండా పోయాయని, రైతులు ఆరుగాలం కష్టం చేసి చివరి దశలో పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న రైతులు భారీ తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో తీవ్రంగా పంటలు నష్టపోవడం వల్ల రైతాంగం దిక్కుతోచని విధంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. తినడానికి తిండీ గింజలు వస్తావో రావో తెలియని ఆందోళనతో రైతులు ఉన్నారు.రాష్ట్రంలో వరి పంట కోతలు నెలరోజుల నుండి ప్రారంభం అయ్యాయి కానీ కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభోత్సవాలు చేసి ధాన్యాన్ని కొనకుండా తేమ, తాలు సమస్యలతో కొనుగోలు చేయకుండా ఉన్నందున అకస్మాత్తుగా తీవ్ర తుఫాన్ రావడం వల్ల కల్లాలలో ఉన్న వరి ధాన్యం నాని పోవడం, మొలకలు రావడం నోటి కాడికి వచ్చిన ధాన్యం నీటి పాలు అయ్యింది. సకాలంలో వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే వరి రైతులకు అంత నష్టం జరిగేది కాదు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరి రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నది,అలాగే కోయని వరి భారీ వర్షంతో నేలమట్టం అయ్యింది ఈ తుఫాన్ తో అన్ని పంటల నష్టం జరిగింది.వరి పంట కోసి కల్లాలలో ఉన్న కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన అన్ని పంటలను పరిశీలన చేసి వరికి ఎకరాకు 35వేలు,పత్తి, తదితర వాణిజ్య పంటలకు 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమా లకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డు కట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి.ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔఓటీ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఐజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు (ఈం) తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## అదృష్టాన్ని తీసుకొస్తామని నట్టేట ముంచుతున్న కేటుగాళ్లు

కొత్తూరు : ఈ మధ్యకాలంలో, పల్లెటూర్లలో కొత్త రకం మోసాలు పుట్టుకొస్తున్నాయి. అమాయక ప్రజల భయాన్ని, నమ్మకాలను ఆసరాగా తీసుకుని కొందరు మోసగాళ్ళు సులభంగా డబ్బులు సంపాదించాలని చూస్తున్నారు. ఊర్లలోని ఇళ్లకు నరదిష్టి, గ్రహ దోషాలు ఉన్నాయని చెప్పి, వాటిని తొలగిస్తామనే పేరుతో కొత్త మోసాలకు తెర తీస్తున్నారు.సరిగ్గా ఇలాగే, మండలం లోని ఎస్ బీ పల్లి గ్రామంలో ముగ్గురు మోసగాళ్లు అయ్యవార్లం అంటూ ఇంటింటికి వెళ్లి, మీ ఇంటికి నర దిష్టి తగిలింది, అందుకే ఇంట్లో గొడవలు, ఆర్థిక సమస్యలు వస్తున్నాయని నమ్మబలికారు. అంతేకాకుండా, మీకున్న సమస్యలన్నిటికీ తాము పరిష్కారం చూపుతామని రూ.7500 ఇస్తే మీ పేరు మీద కొన్ని పూజలు చేసి, అదృష్టాన్ని తీసుకొస్తామని మాయమాటలు చెప్పారు. వారి మోసపూరిత మాటలను గ్రహించిన కొందరు గ్రామ యువకులు వారిని గట్టిగా ప్రశ్నించారు. దీంతో గ్రామం నుంచి

సిద్ధాపూర్ వైపు పరారయ్యారు. ఇలాంటి మోసగాళ్లను నమ్మి ప్రజలు తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని..ఈ ఘటనలు మన గ్రామీణ సమాజంలో ప్రజల అమాయకత్వాన్ని ఎంతగా దుర్వినియోగం చేస్తున్నాయో చూపిస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించాలని,ఎవరైనా ఇలా వచ్చి మాయమాటలు చెప్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. నరదిష్టి, గ్రహదోషాల పేరుతో డబ్బులు వసూలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఈ విషయంలో ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేకపోతే ఇలాంటి మోసాలు మరింత పెరిగి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అంటున్నారు.

# రాజీవ్ స్వగృహ వేలం రూ.100 కోట్లు!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకుంటున్నారు. ప్రతీ నెల 30 శాతం వరకు డబ్బులను ఆదా చేసుకొని.. ప్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. ఇలా వారి సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో వాటిని కొనుగోలు చేసేందుకు పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. దీనిని నిజం చేసుకోవడానికి చాలామంది తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉంటారు. సాధారణం గా.. వేతనం పొందే వ్యక్తులు నెలవారీ ఆదాయంలో 30 శాతం వరకు ఆదా చేసి.. ఆ తర్వాత స్థలం లేదా ఇంటిని కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే.. ఇల్లు కొనుగోలు చేసే వారికి అదనంగా ప్రభుత్వం తక్కువ ధరలకే ప్లాట్లను వేలం వేయడం వంటి కార్యక్రమాలు ఎంతో సహాయంగా నిలుస్తున్నాయి. తెలంగా ణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ పథకం ద్వారా వేలం వేసిన ప్లాట్లకు తాజాగా భారీ స్పందన లభించింది. ఈ వేలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూ ర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మేడ్చల్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విలువ అంచనాలకు మించి పెరిగిందడంలో ఈ వేలం మరోసారి రుజువు చేసింది. జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో కార్నర్ ప్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ప్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు. ఈప్రభుత్వం ఈ రకమైన వేలం ప్రక్రియను చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం వస్తుంది. మరోవైపు.. రియల్ ఎస్టేట్ వ్యాపార మార్కెట్‌లో పెరుగుతున్న ధరల నేపథ్యంలో.. ప్రభుత్వం తక్కువ ధరలకే ఈ ప్లాట్లను వేలం వేయడం వల్ల సామాన్య ప్రజలకు కూడా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం లభిస్తుంది.

ముఖ్యంగా.. అభివృద్ధి చెందుతున్న నగరాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం.. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఇటువంటి వేలం పాటలు విజయవంతమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, శంషాబాద్, నార్సింగి, కీసర వంటి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# 1100 కిలోమీటర్ల కొత్త రహదారులు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్రరోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్)15 కొత్త జాతీయ రహదా రులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది.తెలం గాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ ర హదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానిం చింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది.ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు: నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్-63): నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల నిర్మాణం, బోధన్-నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు.జడ్చర్ల-కోదాడ (ఎన్‌హెచ్-167): జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి. హైదరాబాద్-మెదక్ (ఎన్‌హెచ్-765డీ): హైదరాబాద్ ఓఆర్ఆర్-మెదక్ మధ్య నాలుగు లేన్ల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం. నకిరేకల్-తానంచర్ల (ఎన్‌హెచ్-365): నకిరేకల్- తానంచర్ల సెక్షన్‌లోరహదారి, బ్రిడ్జి నిర్మాణం, సూర్యాపేట-జనగామ మధ్య నాలుగువరుసల రహదారి, ఖమ్మం-సత్తుపల్లి మధ్య రహదారి. రుద్రంపూర్-భద్రాచలం (ఎన్‌హెచ్-30): రుద్రంపూర్-భద్రాచలం మధ్య నాలుగు వరుసల రహదారి, కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల నిర్మాణం. మన్నెగూడ-రావులపల్లి (ఎన్‌హెచ్-163): మన్నెగూడ-రావులపల్లి మధ్య నాలుగు వరుసల రహదారి, హైదరాబాద్-భూపాలపట్నం మధ్య రహదారుల ఉన్నతీకరణ, వంతెనల నిర్మాణం. కల్యాణ్-నిర్మల్ (ఎన్‌హెచ్-61): కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి. పరకాల-భూపాలపల్లి (ఎన్‌హెచ్-353సీ): పరకాల, భూపాలపల్లి బైపాస్ రహదారుల నిర్మాణం. ఖమ్మం-వరంగల్ (ఎన్‌హెచ్-563): ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం

# కోనసీమలో కేంద్రీయ విద్యాలయానికి నిధులు..!

**రాజమండ్రి,తెలంగాణ దిశ :** పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారిలో చాలా మందిలో తమ పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదివించాలని ఉంటుంది. ఎందుకంటే అక్కడ సీబీఎస్ఈ కరికులమ్ ఉంటుంది కాబట్టి. ప్రాథమిక విద్యలో కేంద్రీయ విద్యాలయానికి ఉన్న విలువ అటువంటిది. అయితే కేంద్రీయ విద్యాలయాలు చాలా పరిమితంగా ఉండడంతో చాలా మందితల్లిదండ్రులు సీబీఎస్ఈ సిలబస్‌పై ఉన్న మక్కువతో తమ శక్తికి మించి ఈ సిలబస్ ఆఫర్ చేస్తోన్న ప్రయివేటు విద్యాసంస్థల ను ఆశ్రయించే పరిస్థితి ఉంటుంది. అయితే ఇలా ఆకాంక్షించే వారి కో గుడ్‌న్యూస్ ఇది.కేంద్రీయ విద్యాలయం ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్రతీర ప్రాంతంలో 7.50 ఎకరా ల భూమిలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయగా భవన, మౌలిక సదుపాయాల కల్పన కోసం 7.50ఎకరాల భూమిని పరిశీలన చేశారు అధికారులు. అయితే ఇప్పుడు తాజాగా భూ సేకరణ నిమిత్తం రూ.3.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడంపై కోనసీమ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇంతవరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమం డ్రిలో కేంద్రీయ విద్యాలయ ఉండగా అది ఓఎన్జీసీ సహకారంతో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరొకటి మంజూరు కాగా ఇది రెండో కేంద్రీయ విద్యాలయం. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు సాగర తీరం సమీపంలో ఈ కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ చొరవతో భూ సేకరణ నిమిత్తం నిధులు మంజూరు కాగా దీనికి కృషిచేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలంలోని వడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి మార్గం సుగమం అవ్వడంతో ముఖ్యంగా ఈ ప్రాంత విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా కోనసీమ వాసులు ఎదురుచూస్తోండగా ఈప్రాంతంలో ముఖ్యంగా వ్యవసాయ, మత్స్యకార కుటుంబాలు, కార్మిక కుటుంబాల్లోని పిల్లలతో పాటు ఇతర ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన సీబీఎస్ఈ విద్యను అందించే అవకాశం కలగడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీబీఎస్ఈ కోర్సను తమ పిల్లల్ని చదివించేందుకు నిరుపేదలు, మధ్యతరగతి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పిల్లల భవిష్యత్తు కోసంఓడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

# ఆదివాసుల హక్కులు, సంస్కృతి, మనుగడకు పోరాటం..

ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. భారత దేశంలో 705 ఆదివాసీ తెగల్లో సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆదివాసుల రాజ్యాంగ హక్కులను గుర్తించడానికి నిరాకరిస్తున్నది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులను తొలగించి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తున్నది. ప్రపంచ ఆదివాసుల అస్తిత్వాన్ని రక్షించాలంటే వారికి రాజ్యాంగ పరమైన హక్కులు వుండాలి. అడవిపై పూర్తి హక్కులు వుండాలి. వీటితో పాటుగా వారి భాష, సంస్కృతి రక్షణకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేదిక మీద నినదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీవో నంబర్ 3 ప్రాధాన్యత: భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు అడవులు, భూములపై అధికారాలు కల్పించింది. షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 30,32,34 ప్రకారం ఎంఎల్ఏ, ఎంపీ స్థానాలు, పీసా చట్టం ప్రకారం సర్పంచ్, ఎంపిపి స్థానాలలో ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించింది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా ఆదివాసీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. జీవో నెం.3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. కోర్టుల జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో సంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19 శాఖల్లో 36 రకాల ఉద్యోగాలు ఆదివాసీలకు హక్కుగా పొందేవారు. 2020లో సుప్రీంకోర్టు జీవో నంబర్ 3 రద్దు చెయ్యడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టులు ఆదివాసీయేతరులు లబ్ధి పొందారు. జీవో నంబర్ 3 రద్దు అనంతర కాలంలో సచివాలయం, మెడికల్, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఏకలవ్య స్కూలు, పాడేరు మెడికల్ కాలేజీ పోస్టుల నియామకంలో ఆదివాసులకు 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాసులు వందలాది ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర ఏజెన్సీ ఐటిడిఏ పరిధిలో 766 ఉపాధ్యాయ పోస్టులు నోటిఫై చేస్తే ఆదివాసీలకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు 6 శాతం పోస్టులు, నివాసం ఉన్న గిరిజనేతరులకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ, ఇతర ఆదివాసీ సంఘాల పోరాటంతో సిఎంఓ కార్యాలయంతో చర్చల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేశారు. రంపచోడవరం, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటిడిఏలో జీవో నంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఎజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు



కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తూ%ౌ%మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూసుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది.

ఎఎస్ఆర్ జిల్లా: ఆదివాసులు అత్యధికంగా నిర్వాసితులు అవుతున్న ప్రాంతం దేశంలోకెల్లా అత్యధిక మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్న జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 9 మండలాలలోని 270 గ్రామాలలో సుమారు 2.50 లక్షల మంది ఆదివాసులు జల సమాధి అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలేశాయి. ఆదివాసుల అడవులను అదాని పరం చేస్తున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని బలహీన పరచి అల్లూరి సీతారామరాజు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో అపారమైన సహజ వనరులు ఉన్న అడవులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, దేవరపల్లి, వేపాడ మండలాల్లో పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరం, చింతలపూడి, మారికలో అదాని ఎనర్జీ, నవయుగ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. సుమారు 7 వేల ఎకరాల ఆటవీ భూములు అదానీ ఎనర్జీ తదితర సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగావాట్ల నుండి 1800 మెగావాట్లకు, చింతలపూడి, మారిక మధ్యలో నిర్మాణ సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుండి 900 మెగావాట్లకు పెంచుతూ జీవో నంబర్ 51 జారీ చేసింది. ఆదివాసులకు నష్టం కల్గిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. పీసా గ్రామసభ ఆమోదం లేకుండా 1/70, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని, 1/70, అటవి హక్కుల, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. దేవరాపల్లి మారిక గిరిజన సబ్ ప్లాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంపై 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ఆదివాసుల ఆమోదం లేకుండా ముందుకెళ్తున్నది. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాటం చేస్తున్నది.

# విచారణ షురూ...



**కడప,తెలంగాణ దిశ :**ఏద్దైనా నేరంతో తమకు సంబంధం లేకపోతే నిష్పక్షపాతంగా విచారణ జరిపించుకోవచ్చని ఎక్కువ మంది సూచిస్తారు. తమ తప్పు లేదన్నప్పుడు విచారణ ఎలా చేస్తే తమకెందుకులే అన్నట్టు ఉంటారు. కానీ మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులు మాత్రం తమపై విచారణ నిలిపివేయాలని పిటిషన్లు దాఖలు చేయడం విశేషం. 2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వివేకానంద రెడ్డి. అప్పట్లో సిఐడి విచారణకు ఆదేశించింది టిడిపి సర్కార్. అయితే ఎట్టి పరిస్థితుల్లో సిబిఐ విచారణ చేయాల్సిందేనని పట్టుపట్టారు అప్పటి విపక్షనేత జగన్మోహన్ రెడ్డి. టిడిపి సర్కార్ సిబిఐ విచారణకు ఆదేశించింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. సిబిఐ విచారణ అవసరం లేదని తేల్చేశారు. చివరకు వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సిబిఐ దర్యాప్తు అనివార్యం అయింది. గత ఐదేళ్లలో సిబిఐ విచారణ కొనసాగింది. దర్యాప్తు ముగించినట్లు సిబిఐ కోర్టుకు నివేదించింది. కానీ అసలు విచారణ జరపకుండా ముగిసింది అని చెప్పడం సరికాదని వివేక కుమార్తె సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కింది కోర్టులో కేసు విచారణను మళ్లీ ప్రారంభించాలని పిటీషన్ దాఖలు చేయడం విశేషం.నాంపల్లి సిబిఐ కోర్టులో సునీత పిటిషన్ దాఖలు చేశారు. మళ్లీ విచారణ ప్రారంభించాలని సిబిఐకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే ఇప్పటికే సిబిఐ విచారణ ముగిసిందని.. మరోసారి ప్రారంభించవద్దని ఈ హత్య కేసులో నిందితులు కౌంటర్ పిటిషన్లు వేశారు. ఒక్క అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి తప్ప అందరూ పిటిషన్లు దాఖలు చేశారు. వారికి కూడా గడువు ఇచ్చింది కోర్ట్. తప్పకుండా వారుసైతం విచారణ వద్దని కచ్చితంగా పిటిషన్లు దాఖలు చేస్తారు. ఎందుకంటే వివేకానంద రెడ్డి హత్య కేసులో తమ ప్రమేయం లేదని.. అదంతా కుటుంబ వ్యవహారమని? ఆస్తి కోసమే సునీత, ఆమె భర్త చేయించారని సాక్షిలో ప్రత్యేక కథనాలు రాయించారు. ఆపై గత ఐదేళ్లుగా సిబిఐ విచారణకు వైసీపీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేసింది. అప్పటి సాక్షాలను సైతం చెరిపేసినట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ ముగిసిన తర్వాత ఇప్పుడు విచారణ ఎందుకన్నది ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుల అభిప్రాయం.ప్రస్తుతం నాంపల్లి సిబిఐ కోర్టు ఆదేశాల కోసం యావత్ తెలుగు రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. ఒకవేళ కోర్టు సిబిఐ విచారణ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాలని ఆదేశిస్తే సంచలనమే. లేదు ఇప్పటివరకు జరిగిన విచారణ ఓకే అని చెప్పినా సంచలనమే. మరో సారి విచారణ అంటే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరమే. ఎందుకంటే సిబిఐ విచారణకు ఏపీ పోలీస్ శాఖ సంపూర్ణంగా సహకరిస్తుంది. విచారణలో సంచలన అంశాలను బయటపెట్టి అవకాశం ఉంది. స్వేచ్ఛగా విచారణ చేపట్టేందుకు ఛాన్స్ ఉంటుంది. అదే జరిగితే వివేకానంద రెడ్డి హత్య కేసులో ఒక్క కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్నారా? లేకుంటే ఆ పై స్థానాల్లో ఉన్నవారు ఉన్నారా? అనేది బయటకు రానుంది. అయితే ఏ క్షణం అయినా నాంపల్లి సిబిఐ కోర్టు.. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణకు సంబంధించి సంచలన ఆదేశాలు ఇచ్చే అవకాశం

# దశ, దిశను మార్చే గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్

న్యూఢిల్లీ, : అండమాన్ నికోబార్ సముద్రప్రాంతాల్లో భారత్‌కు కీలక ద్వీపం. కొన్ని రోజులుగా ఈ ద్వీపం వార్తల్లో నిలుస్తోంది. కారణం.. గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు. దేశానికి వ్యూహాత్మక మని, అభివృద్ధికి కీలకంగా మారుతుంది అని కేంద్రం చెబుతోంది. ఇక విపక్షాలు మాత్రం దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. పర్యావరణ హాని అంటూ 70 మంది మేధావులు కేంద్రానికి లేఖ రాశారు. ఇక బీజేపీ మాత్రం దీనిని చైనా ప్రేరేపిత చర్యగా ఆరోపిస్తోంది.నీతి ఆయోగ్ రూపకల్పన చేసిన 81 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, టౌన్‌షిప్, గ్యాస్‌సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఇవి అన్నీ కలిపి గ్రేట్ నికోబార్‌ను వ్యూహాత్మక, ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం. మలక్కా జలసంధి నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ద్వీపం సముద్ర భద్రతలో కీలకం. అక్కడ నేవీఎయిర్‌ఫోర్స్ శాశ్వత స్థావరం ఏర్పడితే, భారత్ ఇండో?పసిఫిక్‌లో కీలకంగా మారుతుంది. చైనా ఆధిపత్యానికి చెక్ పడుతుంది. చైనా చేపడుతున్న 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్' వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు ఇది వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు.సింగపూర్ వంటి పోర్టులతో పోటీ ఇవ్వగల ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు ద్వారా ప్రపంచ కంటైనర్ వాణిజ్యంలో భారత్ కొత్త హబ్‌గా ఎదగవచ్చు. స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు, పర్యాటకంగా దీవుల ఆదరణ పెరగడం వంటి లాభాలు కూడా ఉన్నాయని కేంద్రం చెబుతోంది. మొదటి దశ పనులు 2028 కల్లా పూర్తవుతాయని అంచనా.ఇదే ప్రాజెక్టుపై విపక్షం మొత్తం వ్యతిరేకత తెలుపుతోంది. గలతియా బే సమీప సముద్రతీరంలో తాబేళ్ల గుడ్ల ప్రాంతానికి నష్టం, లక్షల



చెట్ల నరికివేత, సముద్ర జీవాల అంతరాయం వంటి అనేక పర్యావరణ సమస్యలు ప్రస్తావించబడుతున్నాయి.

షోంపెన్, నికోబారీ జనసమూహాలు బయటి ప్రభావంతో నష్టపోతాయని, జీవరాశుల జీవనశైలికి భంగం కలుగుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్రం మాత్రం ఈ వాదనలను తరచూ రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేసింది. ఆ గిరిజనులను సమగ్ర అభివృద్ధి వైపు తీసుకురావడమే లక్ష్యమని, పర్యావరణ సమతుల్యతకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతోంది.గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌పై భిన్న అభిప్రాయాల మధ్య అసలు కథ అంతర్జాతీయ భద్రతలో దాగి ఉంది. చైనా చుట్టుముట్టే సముద్ర మార్గాల నుంచి ఇండియా తానూ సర్కిల్ రూపొందించుకోవడం మొదటి ప్రయత్నం. నేవీ, ఇంటెలిజెన్స్ వలయాలు బలపడితే ఇండో?పసిఫిక్ సముద్రరహదారులపై భారత్ అధిపత్యం సాధించగలదు. ఈ ప్రాజెక్టు ఒక వైపు పచ్చదనం, మరో వైపు జాతీయ భద్రత. కానీ ఒక సత్యం మాత్రం స్పష్టం. ఈ దీవి చిన్నదైనా, దాని మీద ఆధారపడే నిర్ణయాలు వచ్చే దశాబ్దాల్లో భారత భవిష్య దిశను మార్చగలవు

# కోర్టు భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన

## ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం
## రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో నిర్మించ తలపెట్టిన 10 ం 2 కోర్ట్ భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్.పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. అంతకుముందు 6 ఇన్ క్లయిన్ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్, జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్నా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా, చైనాల కొత్త ప్రయాణం...




న్యూఢిల్లీ, : అగ్రరాజ్యం అమెరికా? రెండో అగ్రరాజ్యం చైనా.. ఈ రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ 2.0 పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడుతున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అమెరికా దిగుమతులపైనా సుంకాలు విధిస్తోంది. మరోవైపు అమెరికాకు ఎగమితి చేసే రేర్ ఎర్త్ మినరల్స్‌పై పట్టు బిగిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో ఇరు దేశాల అధినేతలు తాజాగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ కొరియా నగరం బూసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య గురువారం జరిగిన భేటీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రెండు గంటలపాటు ముగిసిన ఈ చర్చలు గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన వాణిజ్య ఉద్రిక్తతలకు కొంత ఊరట తీసుకువచ్చాయి.చైనాపై విధించిన 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌ను 10 శాతానికి తగ్గించారని ట్రంప్ ప్రకటించారు. ఫెంటనిల్ ముడి పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై జిన్ పింగ్ వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమెరికాలో పెరుగుతున్న ఓపియాయిడ్ వ్యసన సంక్షోభానికి పరిష్కారం కోసం ద్వైపాక్షిక సహకారానికి నాంది అని పరిశీలకులు అభిప్రాయపడ్డారుఇక ఇదే సమయంలో అరుదైన ఖనిజాల సరఫరాలో ఇటీవల తలెత్తిన సంక్షోభం ఈ సమావేశంలో పరిష్కారమైంది. ఇరుదేశాలు ఒక సంవత్సర కాలానికి ఎగుమతి దిగుమతి నిర్బంధాలపై సడలింపు ఇవ్వడానికి అంగీకరించాయి. గతంలో 100 శాతం సుంకాల హెచ్చరికలు అమెరికా నుంచి రావడం, ఇప్పుడు వాటి ఉపసంహరణ చైనా పరిశ్రమలకు ఉపశమనం తీసుకువచ్చింది. చైనాతో రైతు ఉత్పత్తుల వ్యాపారం మళ్లీ మొదలవుతుందని ట్రంప్ ప్రకటించారు. అమెరికా సోయాబీన్ ఎగుమతులకు చైనా తక్షణ అనుమతి ఇవ్వడంతో మధ్య పశ్చిమ రాష్ట్రాల వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది.ట్రంప్ ప్రకారం, యూరప్ సంక్షోభ పరిష్కారం లో చైనా సహకరించడానికి అంగీకరించింది. ఈ అంశం వాషింగ్టన్ బీజింగ్ సంబంధాలను కేవలం ఆర్థికం దాటి గ్లోబల్ భద్రతా స్థాయి వరకు విస్తరింపజేసే అవకాశముంది. ఈ చరిత్రాత్మక భేటీ ఎయిర్ పోర్టు పరిధిలో జరగడం ఆశ్చర్యం కలిగించింది. అయితేసమయాభా వం కారణంగా తక్షణంగా ఈ వేదికను ఎంచుకున్నట్లు తెలింది. షెడ్యూల్ ప్రకారం ట్రంప్ వెళ్లే ముందు చివరినిమిషంలో భేటీఏర్పాటు కావడంతో అది తాత్కాలిక ప్రదేశ ంలో పూర్తయింది. ప్రసంగంలో ట్రంప్ జిన్ పింగ్‌ను 'తన కాలంలో అత్యంత మేధావినాయకుడు'గా చిత్రీకరించారు. "10లో12మార్కులు ఆయనకు ఇవ్వగలను" అని ఆయన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్యవ్యక్తిగత సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించాయి.ఈ భేటీతో తాత్కాలిక ఉద్రిక్తత తగ్గినప్పటికీ, పూర్తి వాణిజ్య ఒప్పందానికి మార్గం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా వచ్చే ఏడాదిచైనాపై వాణిజ్య విధానాల్లో సడలింపు ఇచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా వెలుగులోకి వచ్చాయి.


# సిక్స్టీ సెవన్ ఇయర్ గురించి తెలుసా

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్క్రిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు.ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు.ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి.మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట.అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ!జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది.స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హూక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా, టీనేజీ యువత 67ను విపరీతంగా ఉపయోగిస్తుండటంతో.. దీన్ని ఎలా ఆపాలి అంటూ ఉపాధ్యాయులు నెట్టింట్లో పోస్టులు పెడుతుండటం గమనార్హం. పలువురు స్పందిస్తూ.. టిప్స్ కూడా చెబుతున్నారు.కాగా, 67 నంబర్ మాత్రమే కాకుండా ఆరాఫార్మింగ్, బ్రోలిగార్కి , ట్రాడ్‌వైఫ్, క్లాంకర్ , జెన్ జీ, కిస్‌కామ్, డైనమైట్ ఎమోజీ, ఓవర్‌టూరిజం వంటి పదాలతో పాటు ట్రంప్ ఆడుతున్న టారిఫ్ గేమ్ లోంచి టారిఫ్ కూడా.. 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా పోటీ పడ్డాయి. కానీ 67 నంబర్ ముందు నిలబడలేకపోయాయి. ఈసారి నంబర్.. వచ్చే ఏడాది ఎమోజీలను కూడా వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటిస్తారేమో అని నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు.డిక్షనరీ.కామ్ ప్రకార "67" అనేది ఒక అర్థం లేకపోయినా, అందరికీ అర్థమయ్యే పదం అని పేర్కొంది. ఇది సాధారణంగా బనీ-బనీ, ఏదో మధ్యస్థం వంటి భావాన్ని వ్యక్తం చేస్తుంది. అయితే, దీని అసలు అర్థం అస్పష్టతగా ఉంది. "67" అనేది ఒక నిర్దిష్ట అర్థం లేని, సందర్భానుసారం మారే పదంగా మారింది. మొత్తానికి, ఈ "67" అనేది కేవలం ఒక సంఖ్య కాదు.. అది జనరేషన్ ఆల్ఫా తమదైన రీతిలో ప్రపంచాన్ని ఎలా నిర్వచిస్తుందో తెలిపే భాషా ప్రకటన. ఇది ఒక ట్రెండ్ మాత్రమే కాదు.. డిజిటల్ కమ్యూనికేషన్‌లో కొత్త మలుపు.

# తల్లిని చంపిన కుమార్తె




బెంగళూరు : నలుగురు స్నేహితులతో కలిసి తల్లిని కుమార్తె కడతేర్చిన ఘటన బెంగళూరులోని సుబ్రహ్మణ్యపుర ఠాణా పరిధిలో చోటు చేసుసుకుంది. అక్టోబరు 25న జరిగిన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై అక్కడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన ఓ మహిళ(35) తన కుమార్తె(15)ను యువకులతో తిరగొద్దని మందలించింది. దీంతో తల్లిపై కోపం పెంచుకున్న ఆ బాలిక 17 ఏళ్ల లోపు వయస్సున్న నలుగురు స్నేహితులను తన ఇంటికి పిలిపించుకుంది. పక్క గదిలో నిద్రపోతున్న ఆ మహిళ పిల్లల విపరీత నవ్వులకు లేచింది. లోపలికి వెళ్లి చూడగా నలుగురు బాలలతో కలిసి తన కుమార్తె అభ్యంతరకర స్థితిలో ఉన్నట్లు గుర్తించి, మందలించింది. అప్పటికే పథకం వేసుకున్న వారంతా ఆమెను చుట్టుముట్టి, నోటిని మూసి, గొంతుకు తువ్వాలుతో బిగించి హత్య చేశారు. ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు మతదేహాన్ని చీరతో ఫ్యాన్‌కు కట్టి వేలాడదీశారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరునాడు ఆ ఇంటికి వచ్చిన మతురాలి సోదరి మతదేహాన్ని గుర్తించింది. ఇంట్లో కుమార్తె కూడా కనిపించకుండా పోవడంతో ఏదో జరిగిందన్న అనుమానంతో సుబ్రహ్మణ్యపుర పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా హత్యగా తేల్చారు. శుక్రవారం బాలిక సహా నలుగురు బాలలను రిమాండ్‌కు తరలించారు.



# ఒత్తిడితో మొదలుకొని మతిమరుపు దాకా..

# మొబైల్ ఫోన్ తో వచ్చే కొన్ని అనారోగ్యాలు

**కళ్ల సమస్యలకు దారితీస్తున్న ఫోన్ వాడకం**

**జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తోందంటున్న నిపుణులు**

**గుండె పనితీరుపైనా ప్రభావం పడుతుందట**

తెల్లవారి నిద్రలేచింది మొదలు రాత్రి నిద్ర పోయే వరకూ చేతిలో మొబైల్ ఉండాల్సిందే.. నిమిషానికి ఓసారి దానివైపు చూడాల్సిందే. ఆహారం తీసుకుంటున్నా, ఆఫీసు నుంచి వచ్చి అలా సేదదీరుతున్నా.. చివరకు బాత్రూమ్ లోనూ చేతిలో ఫోన్ ఉండాల్సిందే అనే వాళు కోకొల్లలు. అయితే, ఈ అతి వాడకం వల్ల స్మార్ట్ కావడం సంగతేమో కానీ మతిమరుపు సహా పలు అనారోగ్యాల బారిన పడడం మాత్రం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొబైల్ ఫోన్ అతిగా వాడడం వల్ల బ్రెయిన్ ట్యూమర్ ముప్పు పెరుగుతుందని ప్రచారం జరుగుతోందని అయితే, దీనికి ఇప్పటి వరకు బలమైన ఆధారాలు ఏవీ లభించలేదని వివరించారు. మొబైల్ వాడకం నేరుగా క్యాన్సర్ కు దారితీయదని ఎన్విరాన్ మెంట్ ఇంటర్నేషనల్ జర్నల్ లో ప్రచురించిన ఓ పరిశోధనా పత్రం వెల్లడించింది.

**స్మార్ట్ ఫోన్ వల్ల ఎదుర్కొనే అనారోగ్య సమస్యలలో కొన్ని..**

**1. కళ్లపై ఒత్తిడి:** అదేపనిగా ఫోన్ ను ఎక్కువ సేపు చూస్తుంటే కళ్లపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని 'డిజిటల్ ఐ స్ట్రెయిన్' లేదా 'కంప్యూటర్ విజన్ సిండ్రోమ్' గా వ్యవహరిస్తున్నారు. ఫోన్ లో నుంచి వెలువడే బ్లూలైట్ వల్ల కళ్లు ఒత్తిడి గురవుతాయి. ఇది కళ్లు మసకబారడానికి దారితీస్తుంది. కళ్లు పొడిబారడం, తలనొప్పి తదితర సమస్యలు ఎదురవుతాయి. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అధ్యయనం ప్రకారం.. మిగతా వారితో పోలిస్తే స్మార్ట్ ఫోన్ వాడేవారికి కళ్ల సమస్యల ముప్పు 39.7 శాతం ఎక్కువ.

**2. టెక్స్ నెక్:** రీల్స్ చూస్తున్నపుడో లేక సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నపుడో చేతిలో ఫోన్ పట్టుకు ముందుకు వంగి కూర్చోవడం సాధారణమే. ఇలా కూర్చోవడాన్ని టెక్స్ నెక్ గా వ్యవహరిస్తారు. ఇలా కూర్చున్నపుడు మెడ, భుజాలు స్టిఫ్ గా ఉంటుందని, ఇది దీర్ఘకాలిక కండరాల నొప్పులకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

**3. నిద్రలేమి:** రాత్రిపూట బెడ్ పైకి చేరగానే చేతిలో మొబైల్ తీసి చూడడం సాధారణంగా మారిపోయింది.

ఈ అలవాటు నిద్రలేమికి దారితీస్తుందని, స్లీప్ క్వాలిటీని కూడా దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫోన్ తెరపై నుంచి వెలువడే బ్లూలైట్ మన శరీరంలో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ హార్మోన్ కొరత వల్ల నిద్రకు దూరమవుతామని వివరించారు.

**4. గుండె జబ్బులు:** రోజులో ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ కు వెచ్చించే వారిలో హృద్రోగ సమస్యల బారిన పడే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు వెల్లడించారు.

కెనెడియన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీ దీనికి సంబంధించిన ఓ పరిశోధనా పత్రాన్ని ప్రచురించింది. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. అతిగా మొబైల్ వాడుతుంటే, మరీ ముఖ్యంగా రాత్రిపూట నిద్రించే సమయంలో ఫోన్ వాడుతుంటే రిస్క్ ఎక్కువవుతుంది. పొగతాగేవారికి, మధుమేహ బాధితులకు ఈ ముప్పు మరింత ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**5. శారీరక ఒత్తిడి:** కాలక్షేపం కోసమైనా లేక ఆఫీసు పనిలో భాగంగానైనా ఫోన్ ఎక్కువ వాడడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరిగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. చాలామందిలో ఈ సమస్య కనిపిస్తోందని డాక్టర్ అగర్వాల్ చెప్పారు. శారీరక, మానసిక ఒత్తిడి, అశాంతి, ఆందోళన.. తదితర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.


**6. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం:** మొబైల్ ఫోన్ పై అతిగా ఆధారపడడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, తరచుగా వచ్చే నోటిఫికేషన్లను చెక్ చేసుకోవడం, ఫోన్ లోని వివిధ యాప్ లను చూస్తుండడం వల్ల ఏ విషయంపైనా ఏకాగ్రత కుదరదని నిపుణులు వివరించారు. ఉదాహరణకు స్మార్ట్ ఫోన్ వాడడం మొదలుపెట్టకముందు స్నేహితులు, బంధువులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు కనీసం ఓ పదిమందివన్నా నోటికి గుర్తుండేవని, ఇప్పుడు ఇంట్లో వాళ్ల నెంబర్లు కూడా ఎవరికీ గుర్తుండడంలేదని చెప్పారు.

**7. మస్కులోస్కెలటల్ డిజార్డర్:** ఫోన్ వాడుతున్న సమయంలో కూర్చునే, పడుకునే పొజిషన్ వల్ల శరీరంలో వివిధ భాగాలపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెడ, భుజాలు, వెన్ను నొప్పి తదితర ఇబ్బందులు సాధారణంగా మారతాయని వివరించారు.

**8. వ్యసనం:** వ్యసనం అంటే మద్యపానమో లేక ధూమపానమో గుర్తుకొస్తాయి కానీ మొబైల్ వాడకం కూడా ఇప్పుడు వ్యసనంగా మారిపోయిందని వైద్య నిపుణులు తెలిపారు. చేతిలో ఫోన్ లేకుండా ఉండలేక పోవడం, క్షణానికి ఓసారి ఫోన్ చెక్ చేసుకుంటుండడం మొబైల్ వ్యసనంగా మారిందనేందుకు సంకేతమని హెచ్చరించారు. దీనివల్ల మెదడు పనితీరుపై ప్రభావం పడుతుందని, చేతిలో ఫోన్ లేకుండా ఏ పని చేయాలన్నా తీవ్రంగా ఆందోళన చెందే పరిస్థితి ఎదురవుతుందని వివరించారు.

# డిప్రెషన్‌కు దివ్యౌషధం..

**ఒక్క డోస్‌తో 8 వారాలపాటు రోగులకు ఉపశమనం**



న్యూఢిల్లీ : జపాన్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఒసాకా, తోయామా, హిరోషిమా, కగోషిమా పరిశోధకులు సంయుక్తంగా చేపట్టిన పరిశోధన డిప్రెషన్ (కుంగుబాటు) చికిత్సలో కొత్త ఆశను రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం డిప్రెషన్‌కు అందుబాటులో ఉన్న మందులు ప్రభావం చూపడానికి కొన్ని వారాలు పడుతున్నది. ఈ నేపథ్యంలో పరిశోధకులు పీఏ-915 అనే కొత్త నాన్-పప్టైడ్ అణువును అభివృద్ధి చేశారు. ఇది పీఏసీ1 రిసెప్టార్ అనే నిర్దిష్ట గ్రాహకానికి బలంగా అడ్డుకట్ట వేస్తుంది. డిప్రెషన్‌తో ఉన్న జంతు నమూనాలపై ఈ ఔషధాన్ని ఒక్కసారి (సింగిల్ డోస్) ఇవ్వగా ఆందోళన, కుంగుబాటు లక్షణాలు, జ్ఞాపకశక్తి లోపాలు వేగంగా మెరుగుపడ్డాయి. ముఖ్యంగా ఒక్కడోస్ పీఏ-915 ఇచ్చిన ఎలుకల్లో డిప్రెషన్ లక్షణాల్లో 8 వారాలపాటు మెరుగుదల కనిపించడాన్ని గుర్తించారు. ఈ ఔషధం మెదడులోని మీడియల్ ప్రీఫ్రంటల్ కార్టెక్స్ ప్రాంతంలో దెబ్బతిన్న డెండ్రిటిక్ స్పైన్ సాంద్రతను పెంచింది. అంటే న్యూరాన్ల (నాడీ కణాలు) పనితీరు మెరుగుపడినట్టు ఇది సూచించింది. సాధారణ ఎలుకలపై (డిప్రెషన్ లేనివి) పీఏ-915 ఎటువంటి ప్రవర్తనా లోపాలను చూపించలేదు. యాంటీడిప్రెసెంట్ మందుల కంటే భిన్నమైన విధానాన్ని ఇది సూచిస్తుంది.


# ఏఐలకే తోపు ఏజెంటిక్ ఏఐ..

## కృత్రిమ మేధ రంగంలో అడ్వాన్స్‌డ్ వెర్షన్

**చాట్‌జీపీటీ, గ్రోక్ ఏఐలను తలదన్నే ఫీచర్లు**

**మానవ ప్రమేయం లేకపోయినా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం**

**ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్ రంగాల్లో ఇప్పటికే విరివిగా ఉపయోగం**



హైదరాబాద్,: సాంకేతిక రంగంలో కృత్రిమ మేధది కీలక స్థానం. ఏఐ ప్రవేశంతో ఐటీ, ఐటీఈఎస్, బ్యాంకింగ్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకొంటున్నాయి. ఏఐతో ఉద్యోగాల కోత ఉందన్న విషయాన్ని పక్కనబెడితే, దాని ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలు చాలా ఎక్కువే. ఏఐ రంగంలో ఇప్పటికే చాట్‌జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్‌సీక్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మంచి ఆదరణను చూరగొన్నాయి. అయితే, వీటిని తలదన్నే ఫీచర్లతో ఏఐకి అడ్వాన్స్‌డ్ వెర్షన్‌గా 'ఏజెంటిక్ ఏఐ' వచ్చింది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా వినియోగించుకొనే ఈ అడ్వాన్స్‌డ్ ఏఐ.. సొంతంగా నిర్ణయాలను వెలువరించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది.

ఏమిటీ ఏజెంటిక్ ఏఐ?: 'ఏజెంటిక్ ఏఐ' అనే పేరు 'ఏజెన్సీ' నుంచి వచ్చింది. ఏజెన్సీలు ఎలాగైతే అప్పగించిన పనులను స్వతంత్రంగా, నిక్కచ్చిగా పూర్తిచేస్తాయో ఈ ఏఐ కూడా అలాగే నిర్వర్తిస్తుంది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా తీసుకొనే ఈ ఏఐ చక్కబెట్టే పనులు 99 శాతం పర్‌ఫెక్షన్‌తో ఉన్నట్టు నిపుణులు చెప్తున్నారు.

ఏఐకి.. ఏజెంటిక్ ఏఐకి తేడా ఏమిటీ?: మనం ఏదైనా అంశంపై ప్రశ్న అడిగితే, నెట్‌లోని పలు వెబ్‌సైట్లు, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్ వంటి డాటాబేస్‌లను ఆధారంగా చేసుకొని సాధారణ ఏఐలు సమాధానాలు ఇస్తాయి. అయితే, ఏజెంటిక్ ఏఐ మాత్రం దీనికి భిన్నంగా పనిచేస్తుంది. ఉదాహరణకు.. ఒక హాస్పిటల్ ఓపీలో 50 మంది రోగులు ఉన్నారని అనుకొంటే? వారి రికార్డులను ఏజెంటిక్ ఏఐలో అప్‌లోడ్ చేసి.. వ్యాధి తీవ్రతను బట్టి రోగులను పంపించాలని ఆదేశాలు ఇస్తే.. ఆ రికార్డులన్నింటినీ అది క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. ఆ తర్వాత వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులను పంపించడమే కాదు.. వారి ట్రీట్మెంట్‌కు అవసరమైన ఔషధాలను, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఏజెంటిక్ ఏఐ వివరిస్తుంది. అంటే ఒకరకంగా ఇది ఓ ఫ్రెండ్లీ ఏజెంట్‌గా వ్యవహరిస్తుంది. మరో ఉదాహరణగా చెప్పాలంటే.. మీ ఫోన్‌లో ఉదయం 6 గంటలకు నిద్రలేచేందుకు అలారం పెట్టుకొన్నారు. 7 గంటలకు ఆలయంలో జరిగే పూజకు అటెండ్ అవ్వాలని నెల కిందటే రిమైండర్ సెట్ చేసుకొన్నారు. మీ ఇంటి ఈఎంఐ పేమెంట్ సైకిల్ డేట్ అదే రోజు ఉంది. ఆఫీసులో సాయంత్రం కొలిగ్స్‌తో డిన్నర్ ఫిక్స్ అయ్యింది. ఇవన్నీ మనకు రిమైండర్‌గా తెలియాలంటే వేర్వేరు యాప్స్ అవసరం. అయితే, ఒకసారి ఏజెంటిక్ ఏఐకి డైలీ షెడ్యూల్ అంటూ కమాండ్ ఇచ్చారంటే, ఆ రోజు షెడ్యూల్‌ను ముందుగానే ఓ లిస్ట్‌గా తయారుచేసి ఎప్పటికప్పుడు మీకు గుర్తు చేస్తుంది. అలాగే, అంతకుముందు రోజు, ఈ రోజు మీరు ఏ ప్రోగ్రామ్‌కు ఎక్కువ సమయం వెచ్చించారు? దీంతో ఏం ప్రయోజనం చేకూరింది? ఇలా అన్ని విషయాలను స్వతంత్రంగా విశ్లేషించి మీకు రిపోర్ట్ అందిస్తుంది. అంటే ఒక విధంగా మీకు డిజిటల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తుంది. ఏజెంటిక్ ఏఐ సర్వీసులను ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ తదితర రంగాల్లో ఇప్పటికే విరివిగా వినియోగిస్తున్నారు. డ్రైవర్ రహిత కార్లు, స్మార్ట్ హోమ్స్, పర్సనల్ అసిస్టెంట్స్ లోనూ ఈ ఏఐ సేవలనే కీలకంగా వాడుతున్నారు.

# నెల రోజులు బాల బాలికలకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు..

**జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి**



జయశంకర్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో నుండి డిసెంబరు ఒకటి వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలను జరపాలని డిడబ్ల్యూ ఓ మల్లేశ్వర మేడం తెలిపారు. బాల బాలికలకు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, వంటి కార్యక్రమాల పైన నెల రోజులు జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో అవగాహన కార్యక్రమాలను పాఠశాల కళాశాలలో నిర్వహించాలని ఆ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సఖి, మహిళా సాధికారికత కేంద్రం విభాగాలు కలిసి నిర్వహించాలని డిడబ్ల్యూ ఓ మేడం తెలియజేయడం జరిగింది. బాల్యవివాహరహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో అనూష , గాయత్రి , కళావతి, మమత, తిరుపతి, సోషల్ కుమార్, ప్రవీను, రామ్ చరణ్, సాయిరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

**ముంబైకి దారిమళ్లించిన పైలట్**



హైదరాబాద్: ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు.

బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తమలపాకే కదా అని తేలికగా తీసిపారేయకండి..

## ఆ సమస్యలకు ఇది బ్రహ్మాస్త్రం..

ప్రజలు భోజనం తర్వాత పాన్ తినడానికి ఇష్టపడతారు. ఇది ఆహారం జీర్ణం కావడానికి సాయపడుతుందని పేర్కొంటారు. అయితే తమల పాకులను నీళ్లలో మరిగించి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తమలపాకు నీరు జలుబు, దగ్గులో మేలు చేస్తుంది.ప్రజలు భోజనం తర్వాత పాన్ తినడానికి ఇష్టపడతారు. ఇది ఆహారం జీర్ణం కావడానికి సాయపడు తుందని పేర్కొంటారు. అయితే తమలపాకులను నీళ్లలో మరిగించి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తమలపాకు నీరు జలుబు, దగ్గులో మేలు చేస్తుంది. ఇది కఫం, పిత్త దోషాల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇంకా తమలపాకు నీరు అనేక ప్రయోజనాలను అందిస్తుంది.. ఆ ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..తమలపాకు నీటిని ఎలా తయారు చేసుకోవాలి: 3-4 తమలపాకులను కడిగి మూడు గ్లాసుల నీటిలో బాగా మరిగించి, ఒక గ్లాసు మిగిలి ఉన్నప్పుడు, అది చల్లారిన తర్వాత రోజుకు రెండు మూడు సార్లు త్రాగాలి. ఇది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటు న్నారు. మధుమేహాన్ని నియంత్రిస్తాయి: తమలపాకు నీరు మధుమేహ వ్యాధిగ్రస్తుల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ నీటిని తప్పనిసరిగా తాగాలి.మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి: ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.



మలబద్ధకం విషయంలో తమలపాకు నీటిని తాగడం వల్ల చాలా వరకు మేలు జరుగుతుంది.కఫం -పిత్త దోషాలను తొలగిస్తుంది: యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉన్న తమలపాకు నీరు దగ్గు, పిత్త దోషాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది గొంతు వాపును తగ్గించడంలో, ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి: మీకు వాంతులు, వీరోచనాలు, వికారం వంటి సమస్యలు ఉన్నట్లయితే ఇందులో కూడా తమలపాకు నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ నీరు మన జీర్ణ శక్తిని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇకా మన జీర్ణ శక్తిని ఆరోగ్యంగా ఉంచుతుంది.చెడు శ్వాసను దూరం చేస్తుంది: తమలపాకులతో తయారుచేసిన నీరు నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. దీనితో పాటు, ఇది దంతాలను పాలిష్ చేయడంలో కూడా సహాయపడుతుంది.

# పశువులను ఇకనుండి రోడ్లపై వదిలి పెట్టవద్దు

**-పశు యజమానులకు ఇదే చివరి హెచ్చరిక**

**-10వేల జరిమానా విధిస్తాం,పశువులను గోశాలకు తరలిస్తాం**

**-మంథని పురపాలక సంఘం కమిషనర్ ఎన్. మనోహర్**



మంథని: మంథని పట్టణంలో ఇకనుండి పశువులను రోడ్లపై వదిలి పెట్టవద్దని పశు యజమానులకు మంథని పురపాలక సంఘం కమిషనర్ ఎన్. మనోహర్ విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో పశువులను రోడ్ల పై వదిలి పెట్టడం వలన అనేక రకాల ప్రమాదములు జరుగుతున్నవని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమాను లు నేటి నుండి రోడ్ల పై ఉన్న మీ యొక్క పశువులను మీ ఇంటి ఆవరణలో కట్టివేసుకోవాలని కోరుతున్నామన్నారు. లేని యెడల పశు యజమానులను గుర్తించి రూ. 10 వేలు జరిమాన విధించి, హ్యాండ్ టు సర్వే స్వచ్ఛంద సంస్థ ద్వారా మీ పశువులను గోశాలకు తరలించ డం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదే చివరి హెచ్చరిక అనే విషయాన్ని పశు యజమానులు గుర్తించాలన్నారు.

# సూరయ్యపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా పులి సదానందం



మంథని: మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పులి సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సూరయ్యపల్లిలో ముదిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏన్నుకున్నారు. అధ్యక్షులుగా పులి సదానందం, ఉపాధ్యక్షులుగా సుంకరి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగాబొల్లి ప్రసాద్,సహాయ కార్యదర్శిగాబొల్లి రవి, కోశాధికారిగా బీర్క సదానందం, కార్యవర్గ సభ్యులుగా సుంకరి సదాశివ్, జోడు రాజు, ముఖ్య సలహాదారులుగా బీర్కా లక్ష్మన్, బీర్కా రాము, చింతకింది సత్తయ్య, బీర్క సాగర్ లను ఎన్నుకున్నారు.



# ఎరుపు రంగు ముల్లంగిని మీరు ఎప్పుడైనా తిన్నారా..?

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

మనకు లభించే అన్ని రకాల కూరగాయల్లోనూ వివిధ వెరైటీలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ముల్లంగిలోనూ పలు రకాలు ఉంటాయి. మనకు ఎక్కువగా తెలుపు, ఎరుపు రంగులో ఉండే ముల్లంగి లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగినే తింటారు. కానీ ఎరుపు రంగు ముల్లంగి వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. ఈ ముల్లంగిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఎరుపు రంగులో ఉంటాయి. కనుక ఈ ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. కనుకనే అవి ఆ రంగులో మనకు దర్శనమిస్తాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని దూరం చేస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. విటమిన్ సి వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఫలితంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే విటమిన్ సి సహాయంతో శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి శాతం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. ఈ ముల్లంగిలో అధికంగా ఉండే నీటి వల్ల దీన్ని తింటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.


జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మెటబాలిజం మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఎరుపు రంగు ముల్లంగి కిడ్నీలు, లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయా అవయవాలు డిటాక్స్ అవుతాయి. వాటిల్లో ఉండే టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. దీంతో లివర్, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం ధారాళంగా, సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మూత్ర సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..:** ఎరుపు రంగు ముల్లంగిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఎరుపు రంగు ముల్లంగిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇలా ఎరుపు రంగు ముల్లంగిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని నేరుగా లేదా ఉడకబెట్టి ఎలా తిన్నా సరే లాభాలు కలుగుతాయి.

# ఆదుకునే అత్యవసర నిధి!




డబ్బు అవసరం.. ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియదు. వచ్చిన జీతం.. తిండి, ఇంటి కిరాయి, పిల్లల ఖర్చులకే సరిపోతుంది. ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలన్నీ.. ఈఎంఐల చుట్టే తిరుగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో అనుకోని సంఘటన ఎదురైతే 'అప్పు' తప్ప మరే దారీ కనిపించదు. ఆ అప్పు పుట్టాలన్నా.. నానా తిప్పలు పడాల్సిందే! అందుకే.. ప్రతి కుటుంబం తమ ఆదాయం నుంచే అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్)ను ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే.. అనుకోని సమస్య ఎదురైనా, ధైర్యంగా బయటపడొచ్చు.లక్ష్యం పెట్టుకోవాలి : అత్యవసర నిధి కోసం ఎంత డబ్బు కావాలో ముందే లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే ఎన్ని నెలల్లో దాన్ని సమకూర్చుకోవాలో కూడా ముందే నిర్ణయించుకోవాలి.బ్యాంకు అకౌంట్ : ఈ అత్యవసర నిధి కోసమే ప్రత్యేకంగా ఒక బ్యాంకు అకౌంట్ తెరవాలి. ఆ అకౌంట్‌ను పేమెంట్ యాప్స్‌తో లింక్ చేయకూడదు. ఎందుకంటే.. ఆ అకౌంట్‌ను తరచూ చెక్ చేస్తుంటే, డబ్బులు విత్ డ్రా చేయాలనిపించే అవకాశం ఉంటుంది.ఆటోమేటిక్ ట్రాన్స్‌ఫర్స్ : సాలరీ అకౌంట్ నుంచి అత్యవసర నిధికి చెందిన అకౌంట్లోకి నెలనెలా ఆటోమేటిక్‌గా డబ్బు వెళ్లేలా ఏర్పాటుచేసుకోవాలి. అప్పుడు ప్రతినెలా గుర్తు పెట్టుకుని.. అకౌంట్లో డబ్బు వేయాల్సిన పని ఉండదుతెలివైన వాడకం: అనుకున్నంత అత్యవసర నిధి జమయ్యాక.. ప్రతి చిన్న విషయానికీ దానిని ఖర్చు చేయకూడదు. వైద్యపరమైన సమస్య లు, ఉద్యోగసమస్యలు ఉన్నప్పుడు మాత్రమేఉపయోగించాలి. అంతేత ప్ప.నెలనెలా వచ్చే ఖర్చుకోసం వీటినిఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదు.



### ఈ పండ్లు మీకు బయట ఎక్కడ కనిపించినా సరే విడిచి పెట్టకుండా

# తెచ్చుకుని తినండి..

పండ్లంటే చాలా వరకు తియ్యగానే ఉంటాయి. అవి తియ్యగా ఉంటాయి కాబట్టే వాటిని తినేందుకు ఎంతో మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు అంత తియ్యగా లేకున్నప్పటికీ పోషకాలను మాత్రం అధికంగా అందిస్తాయి. అలాంటి పండ్లలో బేరి పండ్లు కూడా ఒకటి. వీటినే ఆంగ్లంలో పియర్ పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బేరి పండ్లు లేత ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటాయి. లోపల తెల్లని గుజ్జు ఉంటుంది. ఇది అంత తియ్యగా ఉండదు. కానీ బోలెడు లాభాలను మాత్రం అందిస్తుంది. ఈ పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..:** పియర్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తింటే సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు పియర్ పండ్లను తరచూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ సమస్యకు..:** పియర్ పండ్లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. పియర్ పండ్లు కాస్త తియ్యగానే ఉంటాయి. అయినప్పటికీ ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. అందవల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

**చర్మ సంరక్షణకు..:** పియర్ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీని వల్ల చర్మానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. చర్మం తన సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి తేమగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. పియర్ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. పియర్ పండ్లను కొందరు తొక్క తీసి తింటారు. కానీఈ పండ్లను తొక్కతోసహా తినాల్సి ఉంటుంది. పియర్ పండ్ల తొక్కలోనూ అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ పండ్లను తొక్కతో తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా పియర్ పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# క్షేమంగా వెళ్లిరండి..!

**వానాకాలం ప్రయాణాలు.. కొందరికి ఉత్సాహాన్ని అందిస్తాయి. మరికొందరిని అనారోగ్యాల బారిన పడేస్తాయి. మరీ ముఖ్యంగా.. గర్భిణులను మరింత ఇబ్బంది పెడుతాయి. ఈ సమయంలో వాళ్లు అత్యంత జాగ్రత్తగా మెలగాలని గైనకాలజిస్టులు సూచిస్తున్నారు. ప్రయాణాలు సాఫీగా సాగాలంటే.. కింది జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు.**



డాక్టర్ సలహా మేరకు: గర్భిణులు ప్రయాణాలు చేసేముందు గైనకాలజిస్టును కలవడం తప్పనిసరి. మొదటి, చివరి త్రైమాసికంలో ప్రయాణాలను విరమించుకోవడమే ఉత్తమం. గర్భధారణ సమస్యలు ఉన్నప్పుడు ప్రయాణాలు రద్దు చేసుకోవాలి. గర్భిణులు ఎక్కడికి వెళ్లినా మెడికల్ రిపోర్టులు, అత్యవసర ఫోన్ నంబర్లను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలి.

సరైన రవాణా: వానాకాలంలో రైళ్లు, బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందికరం. విమానంలో ప్రయాణించేటప్పుడు ఎయిర్‌లైన్స్ నిబంధనలను తప్పకుండా తెలుసుకోవాలి. గర్భం దాల్చిన 36 వారాల తరువాత విమానంలో ప్రయాణించకపోవడమే మంచిది. సొంత వాహనాల్లో వెళ్లడమే సురక్షితం.

ముందే తెలుసుకోండి: ప్రయాణాలకు సిద్ధమయ్యే ముందే.. వాతావరణ పరిస్థితులను తెలుసుకోండి. వెదర్ యాప్స్, వెబ్‌సైట్లను పరిశీలించండి. భారీ వర్ష సూచనలు ఉన్నప్పుడు ప్రయాణం వాయిదా వేసుకోవడమే మంచిది.

సౌకర్యంగా ఉండండి: వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల.. ప్రయాణాల్లో సౌకర్యవంతంగా ఉంటుంది. వాటర్‌ప్రూఫ్ జాకెట్లు, గొడుగు కూడా వెంట ఉంచుకోవాలి. తడిగా ఉన్న చోట జారి కిందపడిపోకుండా.. యాంటి స్లిప్ చెప్పులు వాడండి. శుభ్రత పాటించాల్సిందే: వానాకాలంలో ఎక్కువగా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, జీర్ణ సంబంధ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, పరిశుభ్రత తప్పకుండాపాటించాలి. చేతులుశుభ్రం చేసుకోవడానికి శానిటైజర్లు, టవల్స్, టిష్యూలు, టాయిలెట్ సీట్ డిస్ ఇన్‌ఫెక్టెంట్ స్ప్రే వెంట ఉంచుకోండి. పబ్లిక్ టాయిలెట్లకు వీలైనంత దూరంగా ఉండండి.

సమతుల ఆహారం: వానాకాలంలో బయటి ఆహారం తినకపోవడం మంచిది. ముందుగానే కోసిపెట్టుకున్న పండ్లు, సలాడ్లు, మూతలేకుండా ఉంచిన ఆహారం తినడం మంచిది కాదు. నూనె, మసాలాలు, ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తింటే.. లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఛాతీలో మంట, అజీర్ణం వంటివి ఇబ్బంది పెడతాయి. పరిశుభ్రమైన వాతావరణంలో చేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోండి.

# చేతులు లేకపోయినా ఫుడ్ డెలివరీ..



### సంపాదనలో కొంత మేర దానం
### పెదవులతో కస్టమర్లకు ఫోన్ కాల్స్
### ఆదర్శంగా నిలుస్తున్న చైనీయుడు



బీజింగ్ : చైనాలోని హునాన్ ప్రావిన్స్‌కు చెందిన లీ జియాంగ్యాంగ్ (30) అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. గ్రామీణ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన నాలుగేళ్ల వయసులోనే విద్యుదాఘాతం వల్ల రెండు చేతులను కోల్పోయారు. దీంతో వారి కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తన వంతు సాయం చేయాలనే ఆలోచనతో ఎనిమిదేళ్ల వయసు నుంచి కాలిగ్రఫీ ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. తన కాలి వేళ్లతో కాలిగ్రఫీ వర్క్‌ను విక్రయించి, కొంత సొమ్ము సంపాదించేవారు. లీ మీడియాతో మాట్లాడుతూ, జరిగినదానిని మార్చలేమని, తాను ముందుకు సాగక తప్పదని చెప్పారు. తనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. పిల్లల్ని కిండర్‌గార్టెన్ స్కూల్లో చేర్పించవలసి ఉండటంతో తాను జూలై నుంచి పార్ట్ టైమ్ ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పని చేస్తున్నానని తెలిపారు. యూనిసైకిల్‌పై కస్టమర్ల వద్దకు వెళ్లి, ఫుడ్‌ను అందిస్తానన్నారు. మోచేతికి కట్టుకున్న ఫోన్‌ను పెదవులతో ఆపరేట్ చేసి, కస్టమర్లకు కాల్ చేస్తానని తెలిపారు. రెస్టారెంట్ల సిబ్బంది, కస్టమర్లు తనకు సహకరిస్తున్నారన్నారు. కొందరు తనకు టిప్స్ కూడా ఇస్తూ ఉంటారని చెప్పారు.

# అందం కోసం.. అవి వాడొద్దు



ఆడవాళ్లు అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. అందునా.. ముఖ వర్చస్సుకు మెరుగులు దిద్దుకోవడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఇందుకోసం నానా రకాల సౌందర్య ఉత్పత్తులను ఆశ్రయిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్లకు క్యూ కడితే.. మరికొందరు ఇంటి చిట్కాలతోనే సరిపెట్టుకుంటారు. అయితే, కొన్ని సందర్భాల్లో తెలిసీతెలియకుండానే చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. ఏది పడితే అది ఇష్టారాజ్యంగా వాడేస్తుంటారు. అలా అందాన్ని చేతులారా పాడు చేసుకుంటారు. అలా కావొద్దంటే.. కొన్నిటిని పక్కన పెట్టేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాక్స్‌తో జాగ్రత్త!: ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది 'వ్యాక్స్'ను ఆశ్రయిస్తారు. అయితే, సరైనదాన్ని ఎంచుకోవడంలో పొరపాటు పడుతుంటారు. మహిళల చర్మతత్వాన్ని బట్టి 'వ్యాక్స్'ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సున్నిత చర్మం ఉండేవారు.. కఠినమైన వ్యాక్స్‌ను వాడటం వల్ల ముఖ వర్ఛస్సు దెబ్బతింటుంది. ముఖంపై దద్దుర్లు రావడం, ఎర్రగా మారడం, ముడతలు పడటం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ వేసుకునే ముందు.. ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవాలని చెబుతున్నారు. నిమ్మ.. అలా వద్దు!: ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడటంలోనూ 'నిమ్మ పండు' ముందుంటుంది. అయితే, చాలామంది దీనిని నేరుగా ముఖంపైనే అప్లయి చేస్తుంటారు. ఇలా చేయడం చాలా ప్రమాదకరం. నిమ్మకాయలో ఉండే అధిక ఆమ్లత్వం.. చర్మానికి హాని కలిగిస్తుంది. ముఖం ఎర్రబడటం, చికాకు, దురద లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందులోనూ సున్నితమైన చర్మం, మొటిమలు ఎక్కువగా ఉన్నవాళ్లు.. నిమ్మకాయను నేరుగా వాడటం ఏమాత్రం మంచిది కాదు. దానికి బదులుగా తేనె, చక్కెర, నీటితో కలిపి నిమ్మకాయను చాలా తక్కువ మొత్తంలో వాడాలి. నిమ్మకు బదులుగా బంగాళాదుంప, టమాటా వంటివి ఎంచుకుంటే మరీ మంచిది. అది బాడీ కోసమే..: చర్మానికి తేమను అందించే 'బాడీ లోషన్'ను.. చాలా మంది ముఖానికి వాడుతుంటారు. దీనివల్ల ముఖం జిడ్డుగా మారుతుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215